


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 04-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 142 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# విశ్వ విజేత భారత్

- అండర్19 ప్రపంచకప్ నాలుగోసారి సొంతం
- ఓపెనర్ మన్‌జోత్ కల్రా శతకం
- ఆసీస్‌పై 8వికెట్ల తేడాతో ఘన విజయం
- 6 ఏళ్ల తర్వాత భారత్‌కు సొంతం

*అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ ఆటగాళ్లు చరిత్ర సృష్టించారు. అసాధారణ రీతిలో ఆడుతూ ఫైనల్‌కు దూసుకొచ్చిన భారత్ ఒక్క ఓటమి కూడా లేకుండా విశ్వ విజేతగా నిలిచింది. ఫైనల్లో ప్రత్యర్థి ఆసీస్‌పై 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి.. నాలుగోసారి అండర్19 ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు ఏడుసార్లు ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకున్న భారత్ నాలుగు సార్లు విజేతగా నిలిచింది.*

వార్త 8లో..



# తొందరపడి ఎవరూ మాట్లాడొద్దు

- బడ్జెట్‌లో అన్యాయంపై రాజకీయ నిర్ణయం
- ఆరు ఎకనమిక్ సిటీల నిర్మాణానికి ఆమోదం
- సీఎం చంద్రబాబు నాయుడు
- మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చ



అమరావతి: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై రాజకీయ నిర్ణయం తీసుకుందామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన ఏపీ మంత్రివర్గ సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా కేంద్ర బడ్జెట్‌పైనే సుదీర్ఘంగా చర్చించారు. శాఖల వారీగా కేటాయింపుల గురించి ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్ర వివరించారు.

అనంతరం దీనిపై సీఎం మాట్లాడుతూ జరిగిన అన్యాయంపై రాజకీయ నిర్ణయం తీసుకుందామని, అయితే, తొందరపడి ఎవరూ ఏది పడితే అది మాట్లాడొద్దని మంత్రులకు సూచించారు. జరిగిన అన్యాయంపై పోరాటం ఉంటుందని చెప్పారు. అమరావతిని పల్లెకాదు.. పట్నం కాదన్నట్లు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అమరావతికైనా మెట్రో ఇస్తే బాగుండేదన్న అభిప్రాయాన్ని కొందరు మంత్రులు వ్యక్తంచేయగా.. విశాఖకైనా మెట్రో ఇస్తే బాగుండేదని మంత్రి గంటా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. అయితే,

తరువాయి 2లో

# అడ్వాంటేజ్ అస్సాం..

## ఇండియా ఎక్స్‌ప్రెస్‌వే టూ ఏసియన్ .. ప్రధాని నరేంద్ర మోదీ

గౌహతి: ఈశాన్య రాష్ట్రాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అస్సాం ప్రథమ స్థానంలో ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. గౌహతిలో గ్లోబర్ ఇన్వెస్టర్ సమ్మిట్ 2018లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా అడ్వాంటేజ్ అస్సాం ఈవెంట్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని... ఈ సమ్మిట్ టాగ్‌లైన్‌ను సరైనదిగా పెట్టారని.. అది కేవలం స్టేట్‌మెంట్ మాత్రమే కాదని అదో సమగ్ర విజన్ అని అన్నారు. ఈ సమ్మిట్‌కు అడ్వాంటేజ్ అస్సాం.. ఇండియా ఎక్స్‌ప్రెస్‌వే టూ ఏసియన్ అని పెట్టిన టాగ్‌లైన్‌పై ఆయన పైవిధంగా స్పందించారు.



ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడైతే సంతులితంగా అభివృద్ధి చెందుతాయో.. అప్పుడే దేశం అభివృద్ధి కూడా పుంజుకుంటుందన్నారు. బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజనా పథకం ప్రపంచంలోనే అతి పెద్ద పథకమని కొనియాడారు. ఎవరైతే పేదరికాన్ని అనుభవిస్తారో... పేదరికం సాదకబాదకాలు ఎవరికైతే తెలుస్తాయో.. ఆ కడు పేదరిక స్థితిని జయించి ఉన్నత స్థానానికి ఎవరైతే వెళ్తారో... అటువంటి వాళ్లకే పేదరికాన్ని నిర్మూలించడమంటే వాధ్యులకు ట్రీట్‌మెంట్ చేయడం లాంటిదేనని అర్థమవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నాయకత్వంలో అస్సాం పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా మారిందన్నారు. ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌ను డెవలప్ చేయడమే తమ తక్షణ కర్తవ్యమని మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేషనల్

తరువాయి 2లో

## బడ్జెట్‌లో ఆరోగ్యానికి పెద్దపీట

# సంతోషదాయకం

- వైద్యాన్ని సేవగా భావించాలి
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




గుంటూరు: దేశంలో క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్నారని, బడ్జెట్‌లో ఆరోగ్యానికి పెద్దపీట వేయడం సంతోషంగా ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కితాబిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని, క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. గతంలో క్యాన్సర్ వైద్యం కోసం చెన్నై, హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, అత్యాధునిక మిషనరీతో ఒమెగా ఆస్పత్రి ఏర్పాటు అభినందనీయంగా ఉందని ఆయన చెప్పారు. వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా...సేవగా భావించాలని వెంకయ్య అన్నారు.

# హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉంది

## టెక్నికల్ అంశాల వల్లే రైల్వేజోన్ ఆలస్యం

## ప్రత్యామ్నాయం అయినా సాధిస్తాం

## ఏపీ మంత్రి మాణిక్యాలరావు



విశాఖపట్నం: బీజేపీ, టీడీపీ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఈ విషయంలో ఎలాంటి అపోహలు వద్దని మంత్రి


తరువాయి 2లో

# తెలంగాణలో పోలీసు నియామకాల భర్తీకి జీవో

హైదరాబాద్ : తెలంగాణలో పోలీసు ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.

హోంశాఖ పరిధిలో భారీగా పోస్టుల భర్తీకి అనుమతిచ్చింది. మొత్తం 14,177 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1,210 సబ్ ఇన్‌స్పెక్టర్, 12,941 కానిస్టేబుల్ పోస్టులతో పాటు 26 ఏఎస్‌ఐ పోస్టులున్నాయి. పోలీసు నియామక బోర్డు ద్వారా ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. భర్తీ చేసే పోస్టులు విభాగాల వారీగా ఇలా ఉన్నాయి.

సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ -710
ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ - 275
సీపీఎల్ సబ్ ఇన్‌స్పెక్టర్ - 5
స్పెషల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ - 191
కమ్యూనికేషన్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ - 29
ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్‌ఐ - 26
సివిల్ కానిస్టేబుల్- 5,002
ఏఆర్ కానిస్టేబుల్- 2,283
సీపీఎల్ కానిస్టేబుల్- 53
స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్- 5,372
పీటీఓ కానిస్టేబుల్- 89
కమ్యూనికేషన్స్ కానిస్టేబుల్- 141






# వనదేవతలారా రక్షించండి

## సమ్మక్క సారలమ్మల జాతర ఆఖరు

హైదరాబాద్: నాలుగు రోజుల పాటు మేడారంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మల మహా జాతరకు శనివారం ఆఖరి రోజు. దీంతో అధిక సంఖ్యలో భక్తజనం మేడారానికి పోటెత్తారు. తెలంగాణ సీఎస్ ఎస్.కె.జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డిలు శనివారం మేడారానికి విచ్చేశారు. వీరికి అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అందుతున్న సౌకర్యాలపై వారు సమీక్షించారు. దేవాదాయశాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఇప్పటివరకూ 90 లక్షల మంది భక్తులు మేడారానికి విచ్చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



# ఇంటలేని స్వచ్ఛత.. ఊరులో ఎక్కడ?

## మున్సిపల్ తీరుపై అసంతృప్తి జాడ

విజయనగరం: పనిచేయటానికి రూల్స్ కావాలి...కానీ ఎగొట్టడానికి ఏదో ఒక మిష చాలు. సిబ్బందిపై కమీషనర్ ఆలోచన ఒకటైతే..కమీషనర్‌పై పాలకవర్గ భావన వేరొకటి. మధ్యలో మూడు ముక్కల ఆటలా ఏ పని పూర్తిచేయకుండానే కాలయాపన చేయటం పరిపాటిగా మారింది పురపాలక సంఘ తీరు. విజయనగరం పురపాలక సంఘం వాతావరణం ఇటీవలవర్గపోరుతో వేడెక్కింది. కొత్త మున్సిపల్ కమీషనర్ రాకతో పురపాలనలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనర్‌కు, సిబ్బందికి మధ్య చినికి, చినికి గాలి వానగా పరిస్థితులు మారి పురపాలక రోడ్లులాగ దుర్గంధం వెదజల్లుతోంది. . కమీషనర్ ఏ.రవీంద్రర్‌కు, సిబ్బందికి మధ్య అసలు పొసగటంలేదు. ఇరువురూ రెండు వర్గాలుగా ఏర్పడి నువ్వా, నేనా అన్న పరిస్థితి నెలకుంది. వాస్తవానికి కమీషనర్‌కు, పాలకవర్గానికి మధ్య పొరపచ్ఛాలు రావటం సహజం. కొత్తగా వచ్చిన కమీషనర్ ఇక్కడి రాజకీయ వాతావరణానికి అనుగుణంగా సర్ధుకోవడానికి కొంత సమయం పడుతుంది. .కొత్తగా వచ్చిన కమీషనర్‌కు, సిబ్బందికి మధ్య తీవ్ర అగాధమే ఏర్పడింది. పాలక వర్గంతో నిమిత్తం లేకుండా కమీషనర్, మున్సిపల్ సిబ్బంది మధ్య ప్రత్యక్షపోరు బయటపడుతోంది.

కమిషనర్ ఏ.రవీందర్ ఏప్పుడో బాధ్యతలు చేపట్టాల్సి ఉన్నప్పటీ సుదీర్ఘకాలం తర్వాత ఎట్టకేలకు విజయనగరంలో అడుగు పెట్టారు. విజయనగరానకి వచ్చేందుకు ముందునుంచే ఇక్కడికి రావటానికి సుముఖంగా లేరు. ఇక్కడి రాజకీయ స్థితిగతుల కారణంగా ఒక అడుగు వెనకేసినట్లు అప్పట్లో గుసగుసలు విన్పించాయి. చివరకి కమీషనర్‌గా రాక తప్పలేదు. ఈ నేపద్యంలో పాలకవర్గంతో కమీషనర్ ఎలావుంటారన్నదానిపై పలు ఊహాగానాలు ఏర్పడ్డాయి. కానీ, అందుకు భిన్నంగా విజయనగరానికి వచ్చీరాగానే కమీషనర్ దృష్టి సిబ్బందిపై పడింది. కమీషనర్ అడుగడుగునా సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తంచేస్తూ వచ్చారు. విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది పనితీరుని నిశితంగా పరిశీలించటం ప్రారంభించారు. ప్రతీ దస్త్రాన్ని నిశితంగా పరిశీలించడం సహజంగానే అధికారులని, సిబ్బందిని ఇరకాటంలో పడేసింది. అంతేకాదు, ఒకడుగు ముందుకేసిన కమీషనర్ కొంతమంది సిబ్బందిపై బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం.

ఇటీవల కాలంలో చోటుచేసుకున్న కొన్నిపరిణామాలు సిబ్బందిని సైతం ఆలోచనలో పడేసాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఒక టెక్నికల్ అసిస్టెంట్ మొహం పైకే దస్త్రాన్ని విసిరివేయడం, మున్సిపల్, హెల్త్ ఆఫీసర్‌కు క్లాస్‌పీకడం, ఒక గుమస్తాపై అక్షింతలు వేయడం తదితర సంఘటనలు వాతావరణాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.




**సిబ్బందితో కమీషనర్ కస్సుబుస్సు:**

ఇటీవల సిబ్బంది సైతం కమీషనర్‌పై తిరుగుబావుటా ఎగరేసేందుకు సిద్ధపడినట్లు సమాచారం. అడుగడుగునా ప్రశ్నిస్తూ, ఏ పనిచేసినా వేలెత్తిచూపిస్తున్న కమీషనర్ తీరుపై అటు అధికారుల్లో, ఇటు సిబ్బందిలో అసహనం అంతకంతకూ ఎక్కువవుతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ సేవలకీ గుర్తింపు లేకుండా పోతుందని సిబ్బంది వాపోతున్నారు. నియమనిబంధనల విషయంలో కూడా కమీషనర్ భిన్నవాదనని విన్పించడం సిబ్బందికి దిక్కుతోచని పరిస్థితి కల్గిస్తోంది. సిబ్బంది తయారుచేసే ప్రతీ దస్త్రంపై కమీషనర్ ఏదోక కొర్రి వేయడం, దానిపై సిబ్బందిని పదిమందిలో నిలదీసి కడిగేయడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అయినదానికీ కానీదానికీ కస్సు బుస్సు కమీషనర్‌తో అమీతుమీ తేల్చుకుందుకే ఉద్యోగులందరూ నిర్ణయించుకున్నట్టు భోగట్టా. ఇందుకు అవసరమైతే వర్క్ టూ రూల్ చేపట్టాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వనీయ సమాచారం. నిన్నటివరకూ పురపాక సంఘం నాలుగుగోడల మధ్య నలుగుతున్న ఈ వ్యవహారం రెండు మూడు రోజుల్లో రచ్చకెక్కిన ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అదేం విచిత్రమో కానీ, ఏ కమీషనర్ వచ్చినా అధికార పార్టీకి అచ్చిరావటం లేదు. కమీషనర్‌గా రవీందర్‌ను విజయనగరానికి రప్పించటంలో అధికారపక్షానికి చెందిన నాయకుల కృషి తెరవెనుక వుంది. అయితే ప్రస్తుతం వచ్చిన కమీషనర్ పాలకవర్గంతో సామరస్యంగానే ఉన్నారు. పాలకవర్గానికి, మున్సిపల్ సిబ్బంది కలిసిరావటంలేదు. దాంతో కమీషనర్‌ను అడ్డంపెట్టుకును పాలకవర్గం పబ్బం గడుపుతోందని కొందరి వాదన.నా మాటే వినటం లేదని కమీషనర్ ముందు చైర్‌పర్సన్ తెగ వాపోతున్నారు. మీరొస్తే బాగుంటుందని భావించాం. ఇక మీ ఇష్టం అన్నట్టు చూసీచూడనట్టు ఉన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## తొందరపడి ఎవరూ మాట్లాడొద్దు

విశాఖ కంటే చిన్న నగరాలకు మెట్రో ఇచ్చి మనల్ని విస్మరించారని సీఎం అసంతృప్తి వ్యక్తంచేశారు. అంతకుముందు మంత్రివర్గ సమావేశంలో ఏపీ కంటెంట్ కార్పొరేషన్, డ్రోన్ కార్పొరేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆరు ఎకనమిక్ సిటీల నిర్మాణానికి ఆమోదం లభించింది. కృష్ణా, గుంటూరు, విశాఖ, తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాల్లో ఈ సిటీల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. వీటి ద్వారా 1,61,983 మంది ఉద్యోగాల లభించనున్నాయి. అర్బన్ హౌసింగ్‌పై మంత్రివర్గంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమావేశం అనంతరం మంత్రి నారాయణ వివరించారు. 2019 మార్చి నాటికి 5 లక్షల నాణ్యమైన ఇళ్లు అందిస్తామని తెలిపారు. మొత్తం రూ.38 వేల కోట్ల ఖర్చుతో ఇళ్ల నిర్మాణానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

## హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉంది

మాణిక్యాలరావు స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.100 కోట్లు మాత్రమే ఇచ్చినా తర్వాత కేంద్రం ఎక్కువ నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు తక్కువ కనిపిస్తున్నాయని, కానీ పూర్తి స్థాయి బడ్జెట్ ఇంకా బయటకు రాలేదని ఆయన అన్నారు. టెక్నికల్ అంశాల వల్లే రైల్వేజోన్ ఆలస్యం అవుతోందన్నారు. ప్రత్యామ్నాయం అయినా సాధిస్తామని మంత్రి మాణిక్యాలరావు తేల్చిచెప్పారు.

## అడ్వాంటేజ్ అస్సాం..

బాంబూ మిషన్‌ను రూ. 1300 కోట్లతో పునర్వ్యవస్థీకరిస్తున్నామని.. ఈ మిషన్ ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఎంఎస్ఎంఈ సంస్థలకు పెద్ద రిలీఫ్ ఇచ్చామని మోదీ గుర్తు చేశారు. రూ. 250 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న కంపెనీల ఆదాయపు పన్నును 25 శాతం తగ్గించి ఆ సంస్థలకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నామని మోదీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు ప్రోత్సహించాలి:డిఐజి సూర్యనారాయణ

కాకినాడ : రిజిస్ట్రేషన్ ,స్టాపుల శాఖ ద్వారా, రాష్ట్ర ప్రభుత&ం ప్రవేశ పెట్టిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు ప్రోత్సహించాలని ఆ శాఖ డిఐజి సూర్యనారాయణ అన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలపై అవగాహనా సదస్సు శనివారం కాకినాడ కోర్టు ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు పొందేందుకు రాష్ట్ర ప్రభ్వుం అధికారిక వెబ్‌సైట్ ప్రారంభించిందన్నారు.ఈ విధానం ద్వారా పలు ఉచిత ఆన్‌లైన్ జేవలు పొందవచ్చాన్నారు.ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను ఉచితంగా అందించి వారిసేవలను వృధాకాకుండా సబ్ రిజిస్రాటర్ కార్యాలయాలకు వెళ్ళకుండ, ఇంటర్ నెట్ సెంటర్ నుండి నేరుగా ఈసీలు నకళ్ళు పొందవచ్చన్నారు. ప్రజలువారి యొక్క స్థిరాస్థి రిజిస్ట్రేషన్‌కు సంబందించి ముదస్తు వివరాలునమోదు చేసుకోవచ్చన్నారు.పౌరసేవలు త్వరిత గతిన నిర్ధేశిత సమయమునందు పూర్తిచేసి ప్రజలకు అందించేందుకు అవకావం లభిస్తుం దన్నారు.

ప్రజలు ఈ సదవకాశాన్ని వినియో గించుకోవాలని సబ్ రిజిస్ట్రార్లు ,సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ 1 మరియు 2 సబ్ రిజిస్ట్రార్లు ఎం.రాజబాబు, ఆర్‌వి. రామారావు, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ కోన విజయ కుమారి, ఆర్.చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది ,దస్తావేజు లేఖర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మాలమస్తీల కళలను ఆదుకోవాలి



విన్యాసాలు చేస్తున్న మాలమస్తీలు

రావులపాలెం : స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌గ్రౌండ్‌లో మాలమస్తీల విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. చూపరులను కను చూపు తిప్పుకోలేని విధంగా చేసిన ఈ మాల మస్తీ విన్యాసాలకు సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యరావు, ఎంపిటిసి కొండేపూడి రామకృష్ణలు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా కళాకారులు మాట్లాడుతూ కళలను బ్రతికించేందుకే మాలమస్తీలు సాహసాలు చేస్తున్నామని, నేటితరానికి ఇటువంటి కళలు ఉన్నాయని తెలియజేయడానికి ఈ సాహస కృత్యాలు చేస్తున్నామని, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఒక ఊరిలో విన్యాసాలు ప్రదర్శిస్తున్నామన్నారు. మేము దాతలు ఇచ్చిన సహకారంతోనే జీవనం కొనసాగిస్తున్నామని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 10 నుండి 120 కేజీల కాటా రాళ్లు, సిమెంట్ దిమ్మలతో విన్యాసాలు చేస్తున్నామన్నారు. పొట్టేలు, డప్పు, వాయిద్యాలతో చేసిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భముగా కనుమరుగవుతున్న మాలమస్తీల కళలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పోతుమూడి గంగులు, గూటం రాముడు, పోతు మూడి పురుషోత్తం, గుండుపు గంగాధర్, పోతు మూడి శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆలమూరు : స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ నెల 10న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, స్థానిక మేజిస్ట్రేట్ ఎమ్. సుబ్బారావు అన్నారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీద్వారా బ్యాంక్ కేసులు, క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కారం చేయబడతాయని ఆయన తెలిపారు. న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్, బ్యాంకు అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## పాఠశాల నుండి విద్యార్థులు రోడ్డు నిబంధనలపట్ల అవగాహన కలిగి వుండాలి – ఎస్.ఐ. పి. దొరరాజు




ఆలమూరు : మండల పరిధి మూలస్థాన అగ్రహారం జెడ్.పి. హైస్కూల్‌లో శనివారం రోడ్డు భద్రతా వారోత్సవాలులో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్.ఐ. దొరరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి దశ నుండి రోడ్డు నిబంధనలుపట్ల విద్యార్థులు అవగాహన కలిగివుండాలని, రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ ప్రతీ వాహనదారుడు కలిగి వుండాలని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ. నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతానియమాలు పాటించండి – ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ : వాహనదారులు ప్రయాణ సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ సూచించారు. రోడ్డుభద్రతా వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయం నుండి బాలాజీ చెర్వు సెంటర్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ జరిగింది. జిల్లా ఎస్పీ విశాల్ గున్ని హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనం నడిపి వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఉత్తేజం కలిగించారు. ఈ సందర్భంగా ఎస్పీ విశాల్‌గున్ని మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణ సమాయాలలో చిన్నపాటి జాగ్రత్తలు పాటించినట్లయితే తమ అమూల్యమైన ప్రాణాలతోపాటు తోటివారి ప్రాణాలను కూడా కాపాడవచ్చన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటుబెల్టు ధరించాలన్నారు.

## దోసూరు పాఠశాలను సందర్శించిన ఎమ్ఇఒ దేవరాయల్



అచ్యుతాపురం : విద్యార్థులలో పఠన సామర్ధ్యం ఉండేలా ఉపాధ్యాయులు చూడాలని మండల విద్యాశాఖ అధికారి సిఆర్‌కె దేవరాయల్ అన్నారు. శనివారం దోసూరు ప్రాధమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల పఠన సామర్ధ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.గంగాధర్ ఉన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమం

## జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

విజయనగరంః రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు, అవినీతి, వైఫల్యాలపై ఉద్యమించేందుకు ఈనెల 10న ఉత్తరాంధ్ర జిల్లాలలో వైసిపి ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపి, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో జరుగు సమావేశంలో కార్యాచరణను రూపొందిస్తామని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను), విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం పార్టీ అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ తెలిపారు.

శనివారం స్థానిక సత్యా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు తీరని అన్యాయం చేసినా ఈ ప్రాంతంనుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అశోక్‌గజపతిరాజు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తెలుగుదేశం ఎంపీలు బడ్జెటు ముందు ప్రభుత్వంపై ఒత్తిడి తేక పోవడం వారి వైఫల్యాన్ని తేట తెల్లం చేస్తుందని వారన్నారు. విభజనసమయంలో రాష్ట్రానికి, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రకటించిన హామీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదని శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ , విజయనగరం స్మార్టు సిటీ, గిరిజన యూనివర్సిటీ వంటి పలు సంస్థల ప్రకటన చేసిన అవి ఏమీ అమలు జరగలేదని శ్రీనివాసరావు అన్నారు. బడ్జెట్‌లో గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన 10కోట్లు రోడ్లు, ఇన్‌ప్రాక్టర్ వంటి పనులకు కూ కూడా సరిపోవని వారు అన్నారు. వెనుక బడిన జిల్లాల అభివృద్ధికి నాడు ప్రకటించిన అభివృద్ధి నిధులు కూడా బడ్జెట్‌లో కేటాయింపులు లేవని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. అశోక్‌గజపతిరాజు సొంతశాఖకు సంబందించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం టెండర్ల రద్దులో అవినీతి చోటు చేసుకున్నట్లు ఇందులో అశోక్‌గజపతిరాజుకూడా పాలు పంచుకుంటున్నట్లు బావించవలసి వస్తుందని శ్రీనివాసరావు అనుమానం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టుతో జిల్లా భౌగోళిక పరిస్థితులే మారిపోతాయని నాడు చెప్పిన అశోక్‌గజపతి ఎయిర్‌పోర్టు శంఖుస్థాపన ఎప్పుడో చెప్పడం లేదన్నారు. అభివృద్ధి ఒక్క అమరావతికే పరిమితం కాదని, రాష్ట్రంలో అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెనుక బడిన విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటని ఆయన ప్రశ్నించారు. విజయనగరం కళలకు పుట్టినిల్లని, సాంస్కృతిక రాజధానిగా పేర్కొంటు ఇక్కడ ఒక అకాడమీని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇంతవరకు దానికోసం మాట్లాడ లేదని ఆయన ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోతున్నాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.అశోక్‌గజపతిరాజు నాడు కేంద్రప్రభుత్వాన్ని పొగిడేవారని, కేంద్రమంత్రిగా తన పరిధిలో గల సమస్యలే తనకు తెలపాలని అన్న ఆయన బడ్జెట్‌లో రాష్ట్రానికి , జిల్లాకు ఇంత అన్యాయం జరిగినా ఆయన మౌనం పాటిస్తున్నారని అన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేకహొదా, రైల్వేజోన్ వంటి సౌకర్యాలు లేక పోయినా పరవాలేదు గాని నియోజకవర్గాల పునర్విభజనే తనకు అత్యంత ప్రాధాన్య అంశంగా ముఖ్యమంత్రి భావిస్తున్నారని బెల్లానచంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలు మరచి, ప్రజలకిచ్చిన వాగ్దానాలు విస్మరించిన రాష్ట్రప్రభుత్వంపై వైసిపి ఉద్య మిస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశములో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త డా॥ సూర్యనారాయణరాజు, జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, నెడ్‌కేఫ్ డైరెక్టరు సూర్యనారాయణరాజు, డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల్ల వెంకటరమణ, వైసిపి కేంద్రపాలక మండలి సభ్యులు కె.శ్రీనివాసరాజు, మాజీ ఎఎమ్‌సి చైర్మెన్ ఉప్పాడ సూర్యనారాయణ, పతివాడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

# 10 నుండి నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు

కాకినాడ : రాష్ట్ర స్థాయి 3వ నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు ఈనెల 10నుండి18 వరకు కాకినాడలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహక కార్యదర్శి లక్షయ్య వెల్లడించారు. శనివారం స్థానిక జయ రెసిడెన్సిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆనందభారతి ప్రాంగణంలో ఈ నెల 10 నుండి 18 వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి9 గంటల వరకు జరిగే ఈ ప్రదర్శనలో ప్రముఖ రచయితల రచనలు,ఆత్మ కథలు, డిక్షనరీలు ,ఎన్‌సైక్లోపిడియా , బాలల సాహిత్యం వంటి లక్ష పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రదర్శనలలో భాగంగా ప్రతీ రోజు ఒక్కొక్క అంశంపై చిత్రలేఖనం పోటీలు చర్చాగోష్టి నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, కాకినాడలతో పాటు అన్ని జిల్లాలో పుస్తక ప్రదర్శనలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత10 సంవత్సరాలుగా గ్రంథాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం పుస్తకాలు కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం పుస్తకాలు కొనుగోలు చేసే కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోనే పుస్తక ప్రచురణకర్తలు మనుగడ సాగించగలరన్నారు.

ఈ సందర్భంగా నవ్యాంధ్ర పుస్తక మహోత్సవ అధ్యక్షులు స్వర్ణ వెంకటనారాయణ మాట్లాడుతూ భారత దేశంలో టెలి విజన్ల రాకతో పుస్తకాల పఠనం తగ్గిందని అయితే సమాజ హితానికి ఉపయోగపడే పుస్తకాల పట్ల ప్రజలు మక్కువ చూపుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు ప్రచురణకర్తలకు సహకరిస్తే మరిన్ని పుస్తకాలు సమాజానికి ఇస్తామనే ఆశాభావం వ్యక్తంచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా11 ప్రదేశాలలో ఈ నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా విజయవాడ తరువాత కాకినాల ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు, ఈప్రదర్శన ప్రారంభానికి రాష్ట్ర ఆర్ధిక మంత్రి యనమల రామకృష్ణుడుతో పాటు ప్రముఖ రచయిత,సినీడైరెక్టర్ వంశీ కూడా పాల్గొంటారన్నారు.

ప్రతీరోజు సాహిత్యంలో' దీపదారులు అనే అంశంపై అవగాహన పదస్సు ఉంటుందన్నారు. కావున సాహిత్యాభిమానులు, పాఠకులు ఈపుస్తక మహోత్సవంలో పాల్గొనాలన్నారు.

### 10వ తేదీ నుంచి లాన్ టెన్నిస్ పోటీలు

కర్నూలు : కర్నూలు నగరంలోని కర్నూలు క్లబ్, బీక్యాంపు ఆఫీసర్స్ క్లబ్, అచీవర్స్ అకాడమీ, పోలీస్ మైదానంలో ఆల్ ఇండియా ర్యాంకింగ్ అండర్-14, 18 బాలబాలికల విభాగంలో లాన్ టెన్నిస్ పోటీలను 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సెరుడ్స్ సంస్థ సీఈవో, క్రీడల నిర్వాహక డైరెక్టర్ గోర్ల మల్లికార్జున తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
'e' Procurement Tender Notice No.58/2017-18/SE(W-II)/E.E-II/DB, Dt:02-02-2018

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 12 Nos |
| 02. | Value of Works (ECV) | : Rs.156.96 Lakhs |
| 03. | Down Loading Starting Date | : 03-02-2018 @ 5.00 PM |
| 04. | Down Loading End Date | : 17-02-2018 @ 2.00 PM |
| 05. | Last date of submission of Bid | : 17-02-2018 @ 3.00 PM |
| 06. | Date of opening Tenders | : 17-02-2018 @ 4.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-II before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in.
For COMMISSIONER
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ
ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

ఆంధ్రరాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా

# రాష్ట్ర కార్మికవర్గం ఉద్యమాల్లో పాల్గోవాలి

## కార్మిక వర్గానికి సిఐటియు విజ్ఞప్తి




విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపింది. విభజన చట్టం ప్రకారం కేటాయింపులు చేయలేదు. విశాఖకు రైల్వేజోన్ ప్రకటించలేదు. రెవెన్యూలోటు, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వలేదు. ఇప్పటికే ప్రారంభించిన కొన్ని విద్యా సంస్థలకు నామమాత్రపు కేటాయింపులు చేసింది. స్పెషల్ ప్యాకేజీకి సంబంధించిన కేటాయింపులు కూడా లేవు. మెట్రో రైలు సంగతి ఊసేలేదు. బడ్జెట్ ప్రసంగంలో తెలుగు రాష్ట్రాల మాటేలేదు. ఇది దుర్మార్గం. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వరంగ పరిశ్రమలను అమ్మింది. నేడు బిజెపి పార్టీ అమ్ముతున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిఐటియు, భారతదేశ కార్మికవర్గం ప్రతిఘటిస్తోందని సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ అత్యంత భారీ పరిశ్రమ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 10శాతం వాటాలను అమ్ముతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయటం ఏ ఒక్క కార్మికుడు, ఉద్యోగి అంగీకరించరు. స్టీల్‌ప్లాంట్‌ని ఒక శాతం కూడా అమ్మకుండా కాపాడుకుంటామని తెలియజేస్తున్నామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

# పాత పింఛను విధానాన్ని కొనసాగించాలి

## ఎపిసిపిఎస్ఇఎ డిమాండ్

విశాఖపట్నం : ప్రస్తుత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారికి ఇస్తున్న పింఛను విధానాన్ని నేటికీ కొనసాగించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. 2004వ సంవత్సరం తరువాత నుంచి పింఛను ఇవ్వడం రద్దు చేయడాన్ని తామంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బతకలేక బడిపంతులు అన్న చందంగా ఉంది మా పరిస్థితి అని ఉపాధ్యా.యులు వాపోతున్నారు. తమకు పింఛను ఇవ్వకుంటే ఉద్యోగం తరువాత భృతి ఎలా గడపాల్సి వస్తుంది? కుటుంబాన్ని నెట్టుకురావడమే కష్టమౌతున్న ఈ కాలంలో ఇస్తున్న పింఛను విధానాన్ని రద్దు చేయడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పాత పింఛను పునరుద్ధరించాలని కోరుతూ జివిఎంసి కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద నుండి ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ వరకు ఆదివారం సాగర్ ర్యాలీ పేరుతో ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరూ పాల్గొని తమ సమస్యకు మద్దతు తెలపాలని సంఘ సభ్యులు కోరుతున్నారు. ఈ ధర్నాలో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు అప్పాజీ, కామరాజు, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వి. సూర్యనారాయణ తదితరులు పాల్గొంటారు.

# పార్టీని భ్రష్టు పట్టిస్తున్న తోటా

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు



అనకాపల్లి : భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షురాలు తోటా విజయలక్ష్మి, అనకాపల్లిలో సమావేశం ఏర్పాటు చేయడం గ్రూపు రాజకీయాలు చేసి, పార్టీని బ్రస్టు పట్టిస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. స్ధానిక పార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ శాఖను జీవీఎంసీలో వీలినం చేస్తున్నట్లు, తోట విజయలక్ష్మి ప్రకటించడం పట్ల, విడ్డూరంగా ఉందన్నారు. పట్టణ శాఖను జీవిఎంసీలో వీలినం చేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర పార్టీ తీసుకోవాలని గాని, జిల్లా పార్టీ నేతగా వీధికెక్కడం, సరైనది కాదన్నారు. పట్టణంలో పార్టీ సభ్యత్వ నమోదు నుండి మండల కమిటీలు ఏర్పాటు వరకు ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేసారని వారికి తగిన గుర్తింపు ఇవ్వ వలసింది పోయి, గ్రూపు రాజ కీయాలు చేయడం, ఆమెకు ఎంతమాత్రం తగద న్నారు. గతంలో ఎమ్మెల్సీగా పోటీచేసిన అభ్యర్ధికి వ్యతిరేకంగా పని చేయ డమై కాకుండా, ఎన్నికల రివ్యూకి హాజరు కావద్దు పార్టీ యంత్రాంగంకి మేసెజ్‌లు పంప డంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా కాకుండా వ్యతిరేక కార్య కలాపాలు నిర్వహిస్తే, ఆమె రాజకీయ భవి ష్యత్‌కు బంగం వాటిల్లక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కొణతాల అప్పలరాజు, గంగుపాం నాగేశ్వరరావు, పొలమరశెట్టి నాగేశ్వరరావు, రమేష్, షేక్ అహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు పీలా అచ్యుతరామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక పూరిల్లు దగ్ధం

దేవరాపల్లి : మండల కేంద్రంలోని ఎరుకుల కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరిల్లు కాలి బూడిదయ్యింది. ఎరుకుల కాలనీకి చెందిన వాల్టెటి అప్పారావు పూరిల్లు కాలిపోవడంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి రోడ్డున పడింది. కూలీపని చేసుకొని పైసాపైసా కూడేసిన 10 వేల రూపాయలు అగ్నికి అహుతయ్యింది. దీనితో కుటుంబం భోరున విలపిస్తోంది. ప్రమాద వివరాలను విఅర్వో పేతురు భాదితులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలైన బాధిత కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




విశాఖ సిటీః నెహ్రూనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైక్యూర్ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించింది. మైక్యూర్ హాస్పిటల్ నెహ్రూనగర్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరాన్ని నెహ్రూనగర్ ప్రెసిడెంట్ శ్రీపాల సుజాత జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైక్యూర్ హాస్పిటల్ వారు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయని అన్నారు. మైక్యూర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న సామజిక కార్యక్రమాలను ప్రశంసించారు. మైక్యూర్ వారికీ నెహ్రూనగర్ ప్రాంత ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ శివ లక్ష్మి మరియు వైద్య బృందం 175 మందికి పరీక్షలు నిర్వహించారు. అవరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలకు కార్డియాలజీ, ఎలెక్ట్రో కార్డియోగ్రాఫీ (ఈసిజి), బి.ఎం.ఐ, నేత్ర, దంత, షుగర్, బీపీ, ఎత్తు మరియు బరువు పరీక్షలు నిర్వహించారు. ప్రజలకి మైక్యూర్ వైద్య బృందం మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు. వైద్య శిబిరంలో నెహ్రూనగర్ సెక్రటరీ ఏ. అప్పన్న, యూత్ అసోసియేషన్ సత్య మరియు నెహ్రూనగర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అనకాపల్లి : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో ఈ నెల 4 నుండి 11 వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, ఎమ్మార్వో బి. సత్యనారాయణ, ఏడివో సత్యనారాయణలు అన్నారు. స్దానిక ఆర్డీవో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీ నాయకులతో ఓటరు నమోదు కార్యక్రమాన్ని అఖిలపక్ష నాయకులతో నిర్వహించారు.

సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల నాటికి 18 సంవత్సరాలు నిండి నవారు, ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ బూత్‌లు లేని చోట అధికారుల సమక్షంలో ఆయా గ్రామాల్లో గల రామాలయాల్లో నమోదు కార్యక్రమం జరుగు తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ద నాగ జగదీశ్వర రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోలపర్తి శ్రీను, పొలమరశెట్టి నాగేశ్వరరావు, ఊడా రమేష్, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు కొణతాల హరినాధ్, జ్ఞానేందర్, బిఎస్పీ పార్టీ సూదికొండ మాణిక్యాలరావు, సిపిఐ పార్టీ వైఎన్ భద్రం, వైఎస్ఆర్ పార్టీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ, వైకాపా ఎంపీలంతా తక్షణమే రాజీనామా చేయాలి

- బడ్జెట్‌లో కేటాయింపులు జరపకుండా అన్యాయం చేశారు
- వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు
- పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: టీడీపీ, వైసీపీ ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలి అని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరంకుశ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నగర కాంగ్రెస్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి రాష్ట్రానికి అన్యాయం చేస్తూ వస్తోందని ఆ దశలోనే ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు చేయకుండా మరింత అన్యాయం చేసిందని మండిపడ్డారు. బీజేపీ మిత్రపక్షం టీడీపీ కూడా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. రాజధాని అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని అన్నారు. బడ్జెట్‌ను ప్రశ్నించకపోవడంపై రాష్ట్ర పాలక, ప్రతిపక్షాలు విఫలమయ్యాయని, ఇప్పటికైనా టీడీపీ, వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రానికి ఒక్క కాంగ్రెస్ పార్టీయే న్యాయం చేస్తుందని రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులుగానీ, జరగాల్సిన అభివృద్ధిగానీ అదేవిధంగా హోదా కూడా వస్తుందని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు నగరానికి బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయానికి ఒడిగట్టిందన్నారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, లీగల్ సెల్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు గొంపా గోవిందరాజు, ఎం సత్యనారాయణరాజు, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, పీసీసీ మత్స్యకార చైర్మన్ కంటుమచ్చు తాతారావు, గుంటూరు నర్సింహమూర్తి, మైనార్టీ సెల్ చైర్మన్ హైదరాలీ సింకా, ముప్పిడి గౌరీప్రసాద్, కె మనోహర్‌నాయుడు, లక్ష్మీకన్నతల్లి, పిల్లా పరదేశి, రాగతి చినదాసు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5,6 తేదీలలో

# విద్యుత్ టారిఫ్‌పై ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖపట్నం: ఈనెల 5,6 తేదీలలో 2018-19 ఏడాదికి ప్రతిపాదిత విద్యుత్ టారిఫ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ ఏపీఈఆర్సీ నిర్వహిస్తుందని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ప్రసాద్ తెలిపారు. సోమవారం విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఏటిసి భవనంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ముగిసే వరకు, మంగళవారం రాజమహేంద్రవరం గోదావరి బండ ఉల్లితోట దగ్గర వున్న ఏపీఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం సభ ముగిసేవరకు ఏపీఈఆర్సీ నిర్వహిస్తుందన్నారు.

ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ జి.భవానీ ప్రసాద్, సభ్యులు పి.రామ్మో హన్, డా.పి.రఘు, విద్యుత్ వినియోగదారుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తారు.

ప్రతిపాదిత విద్యుత్ ఛార్జీలపై పంపిణీ సంస్థలకు ఇప్పటికే తమ అభ్యంతరాలు, సూచనలు సమర్పించిన వారే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియ జేయ వచ్చన్నారు.

# నేడు పసలమ్మతల్లి తీర్థ మహోత్సవం

సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీలోని సున్నం బట్టీలు గ్రామంల నేడు ఆదివారం శ్రీ పసలమ్మతల్లి అమ్మవారి 23వ తీర్థ మహోత్సవం నిర్వహించబడునని మాజీ ఆర్ఇసిఎస్ వైస్‌ఛైర్మన్ కాపుశెట్టి శేషుబాబు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి దీప, ధూప నైవేద్యములతో ప్రత్యేక పూజలు జరుగునని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు చిడతలు, తప్పిడిగుళ్ళు, నేల వేషములు, భారీ మందుగుండు సామగ్రితో తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడునని తెలిపారు. అనంతరం హైదరాబాద్ వారిచే డాన్స్ మస్తీ అను సాంస్కృతిక కార్యక్రమం జరుగునని తెలిపారు. కావున అత్యధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారని ఆయన కోరారు.

# పార్కుల అభివృద్ధికి కృషి చేద్దాం


## తెన్నేటి పార్కు అభివృద్ధికి యువకుల కృషి




**బిల్డర్ చిగురుపల్లి తేజేశ్వరరావు (రామయ్య)కు పార్కు అభివృద్ధి కోరుతూ కరపత్రం అందిస్తున్న తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం సభ్యులు**

మాధవధారః పార్కుల స్వచ్ఛత, సుందరీకరణతో మానసికోల్లాసం, ఆరోగ్యం చేకూరుతుందని తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు నంబాళ్ల ఈశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మాధవధారలోగల తెన్నేటి నగర్‌లో తెన్నేటి పార్కు చుట్టుపక్కల ప్రజలందరను కలిసి తెన్నేటి పార్కు అభివృద్ధికి విశేష కృషి జరపవలసిందిగా కోరారు. 1980వ సంవత్సరములో స్వర్గీయ తెన్నేటి విశ్వనాథం తన సొంత స్థలమైన సుమారు 7 ఎకరాల 12 సెంట్లను ఏపీ భూదాన యజ్ఞ బోర్డ్ సంస్థకు విరాళంగా ప్రకటించారు. అప్పటి మాధవ యువజన సంఘం సభ్యులతో చర్చించి నిరుపేద కుటుంబాలకు 72 పట్టాలు పంపిణీ చేశారు. స్థానిక యువకుల సాయంతో ఆ కాలనీలో రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు వేయించుకుని అతిశీఘ్రకాలంలోనే అత్యంత సుందర ప్రాంతంగా తీర్చిదిద్దారు. తదనంతరం 2009లో తెన్నేటి నగర్‌లో ఒక పార్కును ఏర్పాటు చేసి అందులో తెన్నేటి విశ్వనాథం విగ్రహం నెలకొల్పారు. అప్పటి నుండి పార్కు వివిధ సందర్భాలలో అనేక మార్పులు చేకూర్చుకుని నేడు అది సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. అదే పార్కులో గ్రంధాలయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. టి.వి. సదుపాయం కూడా కల్పించారు. ఈ పార్కు అభివృద్ధికి గ్రామ ప్రజలు మరింతగా విరాళాలు అందించి పార్కును మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులైన నంబాళ్ల ఈశ్వరరావు, సీపాన రాము, అమ్మిరెడ్డి కుమార్, పప్పల మణిదీప్, సనపల విజయ్ కుమార్, చౌదరి శివాజీ, ఎన్. సంతోష్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పలు దొంగతనాలకు పాల్పడుతున్న బీహార్ ముఠా అరెస్టు







విశాఖ క్రైం: నగరంలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న బీహార్ ముఠా ఎట్టకేలకు పోలీసులు చేతికి చిక్కింది. నగరంతో పాటు అనకాపల్లి ప్రాంతంలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న బీహార్ ముఠాను అరెస్టు చేసినట్లు క్రైం డీసీసీ శెముషి భాజ్‌పాయ్ అన్నారు. పోలీస్ బేరక్స్ వద్ద గల కమిషనర్ కార్యాలయం సమావేశం మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఇంట్లో మహిళలను కత్తితో బెదిరించి, బంగారం, వెండి, నగదును అపహరిస్తున్న బీహార్ ముఠాను ఈనెల 2వతేదీన అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. బీహార్‌కి చెందిన మహమ్మద్ ఆలీ, రణధీర్‌కుమార్, రీతం కుమార్‌సింగ్, సుజిత్‌కుమార్ యాదవ్, బల్లు కుమార్, ముఖేష్, రాజీవ్‌కుమార్‌యాదవ్, బాబులతో పాటు వారికి సహకర్ణిస్తున్న తొమ్మిదిమంది లోకల్ గ్యాంగ్‌ను అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. వారి వద్ద నుండి మూడు దేశీయ తపంచాలు, ఏడు రౌండ్ల బుల్లెట్లు, మూడున్నర కేజీల గంజాయి, 10 తులాల గోల్డ్, 1.2 కేజీల సిల్వర్, ఒక కారు, ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదే విధంగా అనకాపల్లి పరిధిలోని ఉమ్మలాడ విలేజ్‌లో దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. వీరిపై ఎప్పటి నుంచో నిఘా వుంచామని, ఎట్టకేలకు ఈనెల 2వతేదీన ఆరిలోవ దరి ధీనదయాల్ కూడలి వద్ద తమ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారని తెలిపారు. సీసీఎస్ ఏసీపీ వై.గోవిందరావు ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు పి.రమణ, ఆర్.సత్యనారాయణ, పి.వి.రమణ, కె.దుర్గాప్రసాద్, ద్వారకా జోన్ క్రైం ఇన్ స్పెక్టర్ సిహెచ్.షణ్ముఖరావు, ఆరిలోవ పోలీస్‌స్టేషన్ క్రైం ఎస్ఐ ఎ.అజయ్‌కుమార్, సీసీఎస్ ఎస్ఐ సురేష్‌బాబు, కానిస్టేబుల్స్ బీహార్ ముఠాను పట్టుకోవ డంలో విశేష కృషి చేశారని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఏడీసీపీ సురేష్‌బాబు, పలువురు సీఐలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సర్దుకుపోవాలి

ఇటీవలి సమావేశంలో సోనియా ప్రసంగిస్తూ- రాష్ట్రాలలో తమ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా చేతులు కలుపాలని పిలుపునిచ్చారు. ఇదే కనుక కాంగ్రెస్ ఉద్దేశమైతే, ప్రాంతీయ పార్టీలతో స్నేహం కోసం చాలా దిగి రావలసి ఉంటుంది. రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో తలపడేముందు, తాము కేంద్రంలో కలిసి పనిచేయవలసి ఉంటుందని గ్రహించాలె. ప్రాంతీయ పార్టీలలో బలమైన పునాది కలిగిన నాయకులు ఉంటారు కనుక, ఈ కూటమి వల్ల రాజకీయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలను సమన్వయం చేసే బాధ్యత చేపట్టినప్పటికీ, తాము నాయకత్వ స్థానాన్ని కోరకుండా, ప్రాంతీయ పార్టీల నాయకత్వంలో సర్దుకు పోవడానికి సిద్ధపడాలె. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీయేతర ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన రెండు ప్రతిపక్ష సమావేశాలు ఇందుకు సూచన. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మోదీ ప్రభంజనం వీయకపోవచ్చు. బీజేపీ బలహీనపడే సూచనలు కనిపిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రతిపక్షాలకు నాయకత్వం వహిం చే స్థితిలో లేదు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటికీ, ఆయన నాయకత్వాని కి ప్రతిపక్ష శిబిరంలో ఆమోదం లభించడం లేదు. బీజేపీయేతర కూటమిలో నెలకొన్న నాయకత్వ శూన్యత కాంగ్రెసేతర పక్షాల నేతలకు ఆశ పుట్టిస్తున్నది. జాతీయ స్థాయిలో, రాష్ట్రాలలో పరిణామాలను గమనిస్తున్న మహారాష్ట్ర కురువృద్ధుడు, ఎన్సీపీ నేత శరద్ పవార్ గత నెల 29 వ తేదీన ప్రతిపక్ష నేతలను తేనీటి విందుకు ఆహ్వానించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఖంగు తిన్నది. యూపీఏకు ఇప్పటికీ సోనియా గాంధీయే అధ్యక్షురాలని ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ ప్రతినిధులు పవార్‌కు గుర్తుచేశారు. తాము ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రతిపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామంటూ ఆయనను ఆహ్వానించారు. సోనియా అధ్యక్షతన జరిగిన సమావేశం పదిహేడు పార్టీల ప్రతినిధులతో మరింత విస్తృతంగా కనిపించినప్పటికీ రాహుల్ నాయకత్వానికి ఆమోదం లభించడం కష్టమని అక్కడి పరిస్థితిని బట్టి తెలిసిపోయింది. పవార్ విందుకు తృణమూల్ కాంగ్రెస్, బీఎస్పీ, ఎస్పీ నాయకులు హాజరు కాలేదు. కానీ కాంగ్రెస్‌తో పాటు వామపక్ష నాయకులు వచ్చారు. నేషనల్ కాంగ్రెస్ నేత ఫరూక్ అబ్దుల్లా కూడా ఈ సమావేశంలో ఉన్నారు. ఈ విందుకు ఎందరు హాజరైనప్పటికీ, రాజకీయ వర్గాలలో పవార్‌కు విస్తృత సంబంధాలు ఉన్నాయనేది తెలిసిందే. ప్రతిపక్షాలకు తాను కేంద్ర బిందువు గా ఉంటాననే సంకేతాలను కాంగ్రెస్‌కు పంపించాలనే పవార్ లక్ష్యం నెరవేరింది. సోనియా ఏర్పాటుచేసిన సమావేశానికి బీఎస్పీ ప్రతినిధులు రాలేదు. సోనియాతో ఎంతో సాన్నిహిత్యం ఉన్న మమతాబెనర్జీ తమ ప్రతినిధులను పంపారే తప్ప స్వయంగా హాజరు కాలేదు. కొంతకాలంగా మమతా బెనర్జీ తానే ప్రతిపక్షాలకు తగిన నాయకురాలిగా భావిస్తున్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ ర్యాలీలో ముందున్నారు. రాహు ల్‌గాంధీ తడబడుతున్న కాలంలోనే, మమతా బెనర్జీ మోదీ ప్రభుత్వ నిర్ణయాలను దుయ్యబట్టారు. తృణమూల్ దేశ నిర్మాణంపై దృష్టి పెడుతుందని ఇటీవల పార్టీ సమావేశంలో అన్నారు. రాహుల్ గాంధీ గురించి అడిగినప్పుడు ఆయన యువకుడ నీ, ఇంకా అనుభవం రాలేదని వ్యాఖ్యానించారు. బీజేపీ తిరుగుబాటు నేత యశ్వంత్ సిన్హా ఏర్పాటు చేసిన రాష్ట్ర మంచ్ సమావేశానికి ప్రతినిధులను పంపిన తృణమూల్ కాంగ్రెస్ పవార్ ఆహ్వానాన్ని పట్టించుకోలేదు. పవార్ నాయకత్వాన్ని అంగీకరించడానికి మమతా బెనర్జీ సిద్ధంగా లేరు. పవార్, మమతా బెనర్జీ మాత్రమే కాదు, చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలం తో ఉన్నారు. బీజేపీయేతర పార్టీలు ఒకే వేదికపైకి వస్తే, సమిష్టి నాయకత్వం ఏర్పడే సూచనలున్నా యి. ఏకాభిప్రాయంతో వీరిలో ఎవరో ఒకరు నాయకులు కావచ్చు. పెద్ద పార్టీల నాయకులనే ఢిల్లీ పీఠం వరించాలని ఏమీ లేదు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచినప్పటి కీ మోదీ జనాకర్షణ సన్నగిల్లినదని తెలిసిపోయింది. ఇటీవల రాజస్థాన్ ఉపఎన్నికలలో కూడా బీజేపీ ఎదురు దెబ్బలు తిన్నది. బీజేపీ బలహీనపడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభించదు. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు.

## బ్రాండిక్స్ యాజమాన్యం ఆడుతున్న నాటకాలు మానుకోవాలి

- బ్రాండిక్స్ యాజమాన్యం మాటలు దెయ్యాలు వల్లించినట్లుంది
- మహిళా కార్మికులపై వేదింపులు అరికట్టాలి



అచ్యుతాపురం: ప్రభుత్వం చట్ట సవరణ చేస్తే తాము జీతాలు పెంచటానికి సిద్ధంగా ఉన్నామని బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి కలెక్టర్‌ను కలిసి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలిరాము విమర్శించారు. ఆయన శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బ్రాండిక్స్ యాజ మాన్యం కార్మికుల శ్రమను దోచుకోవటానికి నాటకం ఆడుతుందని, ఇది కార్మికులను మోసగించడమేనని అన్నారు. కార్మికుల పట్ల సవత తల్లి ప్రేమ చూపిస్తున్న యాజమాన్యానికి నిజంగా చిత్తసుద్ధి ఉంటే తక్షణం కటింగ్‌లు పోయి నెలకు రూ.10,000లు ఇవ్వాలన్నారు. యాజమాన్యం కార్మికులకు జీతాలు పెంచాలనుకుంటే ప్రభుత్వ జి.ఒ తో సంబంధం లేదని, అనేక పరిశ్రమల్లో కనీస వేతనాల కంటే అదనంగానే జీతాలు పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీతాలు పెంచుతామని చెప్పి కేవలం రూ.1,000లు మాత్రమే పెంచి కార్మికులను మోసం చేసారన్నారు. జి.ఒ.నెం.326 డ్రాఫ్టను ప్రక్కన పెట్టి యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై జి.ఒ.నెం.62ను విడుదలచేసి రూ.4,100లకు వేతనాన్ని తగ్గించిందని దీనివల్ల కార్మికులు సుమారు రూ.300ల కోట్లు నష్టపోయారన్నారు. దీనిపై బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వం కార్మికుల పక్షాణ నిలబడి న్యాయం చేస్తామని చెప్పి యాజమాన్యానికి అమ్ముడుపోయిందని ఆరోపించారు. అత్యధికంగా మహిళలు పనిచేస్తున్న బ్రాండిక్స్‌లో బ్రాండిక్స్ యాజమాన్యం అతి తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. మహిళలపట్ల వేదింపులు, అసభ్య పదజాలాలతో, టార్గెట్ల పేరుతో నరకయాతన పెడుతున్నారన్నారు. మరో సమ్మెకు దారి తీయకముందే బ్రాండిక్స్ యాజమాన్యం కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## నేటినుండి ఇంటింటికి బిఎల్‌ఓలు

- ఓటు హక్కు నమోదు చేయడమే లక్ష్యం

జివిఎంసి ప్రాజక్ట్ డైరెక్టర్ , ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్

కంచరపాలెం : కొత్త ఓటర్లను ఓట్ల జాబితాల్లో చేర్చడమే లక్ష్యంగా ఓటర్ల నమోదు స్పెషల్ సమ్మరి రివిజన్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని జివిఎంసి ప్రాజక్ట్ డైరెక్టర్ , ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాష్ పేర్కొన్నారు . ఈమేరకు శనివారం సాయంత్రం జివిఎంసి జోన్ -4 కార్యలయంలో విలేకర్ల సమవేశం నిర్వహించిన ఆయన ఈసందర్బంగా గత నెల 23 వ తేదినుండి ప్రారంబించిన స్పెషల్ క్యాంపెన్ ఈనెల 14 వ తేది వరకు కొనసాగుతాదన్నారు . కొత్తగ ఓటుహక్కు నమోదు కోవాలనుకున్న వారి సౌకర్యార్థం ఆదివారం సైతం బి.ఎల్ .ఓ .లు వార్డు కార్యాలయాల్లో , పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల అందుబాటులో వుంటారన్నారు . అదేవిదంగా కొత్త ఓటర్లను నమోదు చెయడమే లక్ష్యంగ బి.ఎల్ .ఓ .లు ఇంటింటి కి వెళ్ళి కొత్త ఓటర్ల వివరాలు సేకరించే విదంగా చర్యలు చేపటమన్నారు . 2009 వ సంవత్సరంలో 2 లక్షల 35 వేల మంది ఓటర్లు నమోదుకాగా గడిచిన నాలుగు సంవత్సరాలకి 1 లక్ష 89 వేలకు చేరుకున్నాయని 2016 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఓటర్ల సంఖ్య 1 లక్ష 94 వేలకు చేరుకోగా ఆన్ లైన్ లో 3 వేలమంది కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు . కొత్త ఓట్లు శాత శాతం పెంచేందుకు రాజకీయ పార్టీ నాయకులు తమవంతు కృషి చేయాలని ఈసందర్బంగా ఆయన కోరారు .కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు ఎస్ .రమణమూర్తి , చొక్కాకుల సత్యనారయణ , డిప్యూటీ తహశీల్ధార్ రామలక్ష్మి ,బి.ఎల్ .ఓ . లు వివిద రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి



విశాఖపట్నం: స్థానిక జివియంసి 67వవార్డు పరిసర ప్రాంతాలకు చెందిన బీసీ కార్పొరేషన్ రుణములు నాయీ బ్రాహ్మణులకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నం పార్టీ కార్యాలయంలో శనివారం అంద జేశారు.

వార్డులో వున్న చెంత ఆంజనేయు లకు రెండు లక్షలను, చింతా సన్యాసి రావుకు 2 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా అందజేశారు. నాయీ బ్రాహ్మ ణుల అభ్యున్నతికి, అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి టీడీపీ అర్బన్ కార్యదర్శి నరవ పైడిరాజు, విశాఖ టీడీపీ అర్బన్ కార్యదర్శి బొమ్మిడి రమణ పాల్గొన్నారు.

## బాదంగీర్ సాయికి భారత్ వరల్డ్ కికార్డ్స్ ఇంటర్నేషనల్ అవార్డు



విశాఖపట్నం: భారతదేశంలో ఎక్కడా లేని విధంగా 8వేలకు పైగా నాటక పుస్తకాలను సేకరించి, భద్రపరచడమే కాకుండా ఎన్నో వందల నాటకాలు ప్రదర్శింపజేసిన రంగసాయి నాటక గ్రంధాలను వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయి నేడు ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో ఎంపీ మురళీమోహన్ చేతుల మీదుగా భారత్ వరల్డ్ కికార్డ్స్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నారు.

## చంద్రన్న బీమా పేదప్రజలు పాలిట ధీమా

పరవాడ:మండలకేంద్రమైన పరవాడలో క్రిందట నెల ఇరవై రెండోవతేదిన గొరుపూటి సన్యాశిరావుమృతిచెందారు. వారి బార్య గొరుపూటి సన్యాసమ్మకు కుప్రభుత్వ ఎన్టీఆర్ చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయం రూ.5వేలును అందజేసారు. మిగతా లక్షతొంభై ఐదువేలు రూపాయలును శనివారముపరవాడ సర్పంచ్ చుక్కరామునాయుడు, పరవాడ ఎంపిటిసి పైలశ్రీనువాసురావు, టిడిపిమండలపార్టిప్రదానకార్యదర్శిపైల రామచంద్రరావుచేతులు మీదగా బార్య సన్యాసమ్మకు అందజేసారు. క్రిందట నెలఇరవై నాల్గోవతేదిన పరవాడకు చెందిన కె.అప్పలనాయుడు అనారోగ్యం కారణంగా మృతిచెందారు. తక్షణమే దహనఖర్చులునిమిత్తము ఐదువేల రూపాయలును అందజేసారు. ఎంపిటిసి సభ్యులు పైలశ్రీనువాసురావు,పైలరామచంద్రరావు సమక్షంలో అందజేసారు.

## సమయం

### దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : చవితి మ.1.11, ఉత్తర మ.2.20; రా.వ.11.03ల 12.38.

ఆదివారం 04-02-2018

**మేషం :** ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**వృషభం :** ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవ కాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిధునం :** ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శ నలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కా రానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందు లెదుర్కొం టారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవు తాయి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.


**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపా రాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

**మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. బంధు వులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది.

**కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృధా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు.

## షిర్డీ 'సాయిబాబా' జీవిత చరిత్ర

## సంకీర్తన



( గత తరువాయి)

పట్టి ఓడిపోయిన తరువాత బాబాలో చాలా మార్పు వచ్చింది. సూఫీ ఫకీరులలాగా మోకాళ్ళ వరకు ఉండే 'కఫనీ', తలకు టోపీలాగా చుట్టిన గుడ్డ ధరించడం మొదలుపెట్టారు. ఇలా ముస్లిం ఫకీరులా ఉండే బాబాకు స్థానిక హిందువులనుండి కొద్దిపాటి ప్రతిఘటన కూడా ఎదురయ్యింది.

1918లో తన మరణం వరకు సాయిబాబా షిరిడీలోనే ఉన్నారు. ఒక పాత మసీదును తన నివాసం చేసుకొన్నారు. యాచన అతని వృత్తి. మసీదులో ధునిని వెలిగించారు. అందులోనుండి విభూతిని తీసి తన దర్శనానికి వచ్చేవారికి పంచే వారు. అది తమకు రక్షణ ఇస్తుందని భక్తులు నమ్మేవారు. వచ్చిన వారికి ఉపదేశాలు, ధర్మ బోధలు చేసేవారు. చాలా మహత్తులు చూపించే వారని భక్తులు చెబుతారు. స్వయంగా వండి ప్రసాదాన్ని పంచేవారు. ఉత్సవాలలో పాల్గొనేవారు. ఒకోమారు విపరీతంగా కోపం చూపేవారు.

1910 తరువాత సాయిబాబా పేరు దేశమంతటా తెలిసింది. గొప్ప మహత్తులు చూపే సాదువనీ, లేదా అవతారమని విశ్వసించే భక్తులు పెక్కురు బాబా దర్శనానికి రాసాగారు.16 అక్టోబరు 15, 1918 మధ్యాహ్నం 2.30కి బాబా తన భక్తుని వడిలో మహా సమాధి చెందారు. ఆయన దేహం బూటెవాడలో ఖననం చేయబడింది. అక్కడే 'సమాధి మందిరం' నిర్మించబడింది.

### ముఖ్యమైన శిష్యులు

సాయిబాబా తన మార్గానికి, ఉపదేశాలకు చెందిన సంస్థాగత ఏర్పాట్లు ఏవీ చెయ్యలేదు. ప్రత్యేకించి తన శిష్యులు అని చెప్పుకొనే వ్యవస్థ కూడా ఏమీ లేదు. ఆయన అందరికీ చెందినవారు. సకోరీకి చెందిన ఉపాసనీ మహారాజ్, అహమ్మద్ నగర్‌కు చెందిన మెహర్ బాబా వంటి సాయిబాబా భక్తులు ప్రసిద్ధులయ్యారు.

శ్రీ సాయిబాబా జీవిత సమయంలో కొందరు భక్తులు ఆయనను సదా అంటిపెట్టుకొని ఉన్నారు **వారిలో ముఖ్యులు:** మహాల్సాపతి, హేమాండ్ పంతు, శ్యామా ,తాత్యా.

### బోధనలు

మసీదు గొడకానుకొని ఉన్న సాయిబాబా, భక్తులతోడుగా తన దైనిక వ్యవహారాలలోను, బోధనలలోను సాయిబాబా హిందూమతానికి చెందిన సంప్రదాయాలనూ, ఇస్లాం సంప్రదా యాలనూ కూడా పాటించారు. నమాజ్ చదవడం, అల్-ఫతీహా మననం, ఖొరాన్ అధ్యయనం వంటి ఆచారాలను ప్రోత్సహించారు కాని చాలా ఇతర ఆచారాలను పాటించలేదు. ఆయన దుస్తులు కూడా సూఫీ ఫకీర్ తరహాలోనే ఉండేవి. మతం, కులం వంటి భేదాలపై ఆధారపడిన విద్వేషాలను పూర్తిగా వ్యతిరేకించారు. అలాగే సనాతన ఛాందస సంప్రదాయాలను, ఏ మతానివైనా గాని, ఖండిం చారు. తాను ఫకీరుగా ఉన్నా తన అను యాయులను సామాన్య గృహస్థ జీవనం గడపమని చెప్పారు. ప్రార్థన, భగవన్నామస్మరణ, పుణ్యగ్రంథ పఠనం-వీటిని ప్రోత్సహించారు. ఖొరాన్ చదువమని ముస్లిములకూ, రామాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం వంటివి పారాయణం చేయమని హిందువులకూ ఉపదేశిం చారు. నీతి బద్ధమైన జీవనం గడపమనీ, ఇతరు లను ప్రేమించి సహాయం చేయమనీ చెప్పారు. తన భక్తులకు రెండు ముఖ్యమైన లక్షణాలు అలవరచుకోమని పదేపదే చెప్పారు - అవి శ్రద్ధ (విశ్వాసం, భక్తి, దీక్ష), సబూరి (ఓర్పు, సాధన). నాస్తికత్వాన్ని తప్పు పట్టారు. అశ్రద్ధ చేయకుండా బాధ్యతలు నెరవేర్చాలనీ, వ్యామోహానికి లొంగ కుండా తృప్తులు కావాలనీ ఉపదేశించారు. రెండు మతాల గ్రంధాలనూ సాయిబాబా ఆదరించి వ్యాఖ్యానించారు. వాటిపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని ఆయనతో ఉన్నవారు చెప్పారు. హిందూ మత విషయాలపై బాబా వ్యాఖ్యానాలలో అద్వైతం, భక్తి అంశాలు కలగలిసి ఉండేవి. తన నివాస స్థానమైన మసీదుకు ద్వారకామాయి అని పేరు పెట్టుకున్నారు. భగవంతుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడ నేది బాబా బోధనలలో ఒక ముఖ్యాంశం. సాయిబాబా ఉపదేశాలు ఇస్లామిక్ సిద్ధాంతాలకూ, ఉపనిషత్సూత్రాలకూ కూడా సరిపోతాయి. ఈ లోకం నశ్వరమనీ, భగవంతుడిచ్చే మోక్షమే శాశ్వతమనీ చెప్పారు. సాధనలో గురువు ప్రాముఖ్య తను గురించీ, గురువునే దేవుడిగా భావించమనీ పదేపదే చెప్పారు. పూర్వపు కర్మల కారణంగా వివిధ ఫలితాలు సంభవిస్తాయని కూడా చెప్పారు. సాయిబాబా రచించిన గ్రంధాలేవీ లేవు. సాయిబాబా బోధనలు మౌఖికంగానే శిష్యులకు లభించాయి. అవి పెద్ద పెద్ద ఉపన్యాసాలు కావు. సమయానుసారంగా చేసిన చిన్న చిన్న ఉపదేశాలు. తన వద్దకు దర్శనానికి వచ్చిన వారిని తరచు సాయిబాబా దక్షిణ అడుగుతుండేవాడు. అలా వచ్చిన ధనాన్ని పేదలకు పంచిపెట్టేవారు. మిగిలిన కొద్దిపాటి ధనంతో పుగాకు, -- **సశేషం** --

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## మహాశివరాత్రి ఉత్సవాల్లో ప్రజలకు అన్నప్రసాద వితరణ జరగాలి



మహాశివరాత్రి ఉత్సవ పోస్టరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, ఈ.ఒ. ఛైర్మన్

### చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం : మహాశివరాత్రి ఉత్సవాల్లో హాజరయ్యే ప్రజలందరకు అన్నప్రసాద వితరణ జరగాలని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. ఈ నెల 11 నుండి 16 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవ పోస్టరును ఎమ్మెల్యే శనివారం గౌరీశ్వరాలయంలో విడుదల చేసారు. స్వయం భూ గౌరీ పరమేశ్వరుల స్వామి కళ్యాణ మహోత్సవ రాటను వేసారు. అనంతరం ఎమ్మెల్యే విలేఖరులతో మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన చోడవరం స్వయం భూ గౌరీశ్వర స్వామిని మహాశివరాత్రి వేళలో దర్సనం చేసుకోవడానికి చుట్టుపక్కల నాలుగు నియోజకవర్గాల నుండి వేలాది మంది ప్రజలు తరలివస్తా రన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చెడి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లుతోబాటు అన్న ప్రసాద వితరణ కూడా చేయాలని ఆలయ ఈ.ఒ, ఛైర్మన్‌లకు సూచించారు. పురాణ గౌరీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చోడవరం పంచాయితీ సహకారంతో నిర్మిస్తున్న శివోధ్యాన వనం శివరాత్రి ఉత్సవాల సమయానికి అందు బాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. శివో ధ్యానవనంలో ధ్యాన మందిరం కూడా నిర్మించా ల్సిందిగా సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరంగా, ఏకాగ్రత కల్పించడానికి, వారిలో ఆధ్యాత్మికత పెంచడానికి అన్ని రకాల నక్షత్రాల మొక్కలు, ఔషధ మొక్కలను ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఒ. ఎస్.వి.వి.సత్య నారా యణ మూర్తి, ఆలయ ఛైర్మన్ పసుమర్తి మల్లిక్, విఘ్నేశ్వరాలయ ఛైర్మన్ చేకూరి శ్రీరామ్మూర్తి రాజు, కేశవ స్వామి ఆలయ ఛైర్మన్ అలమండ బంగారయ్య, శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య సంగీత పీఠం ఆధ్వర్యంలో

## త్యాగరాజ ఆరాధనోత్సవాలు...



విలేఖరుల సమావేశంలో అన్నమాచార్య సంగీత పీఠం అధ్యక్ష, కార్యదర్సులు

చోడవరం : చోడవరం పరిసర ప్రాంతాల్లో దశాబ్ద కాలంగా సంగీత ప్రియులకు స్వచ్ఛంద సేవలందిస్తోన్న అన్నమాచార్య సంగీత పీఠం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి 170వ ఆరాధనోత్సవాలను నిర్వహించనున్నట్లు సంగీత పీఠం అధ్యక్షురాలు ఎం.సుబ్బలక్ష్మి తెలియ జేసారు. ఈ సందర్బంగా శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అధ్యక్ష, కార్యదర్సులు మాట్లాడుతూ 2007లో చోడవరంలో సంగీత పీఠం నెలకొల్ప బడిందిన్నారు. సంగీత పీఠం ఆధ్వర్యంలో విద్యార్దులకు సంగీత శిక్షణ, జానపద, దేశ భక్తి గీతాలు, కోలాటాలు నేర్పుతున్నట్లు తెలిపారు. ఎన్నో సంగీత కచ్చేరీలు, సంగీత సభల్లో అవధాన కార్య క్రమాలు, పద్యపఠనం, భగవద్గీత, మహిళా వాణి వంటి రేడియో కార్య క్రమాలను కూడా నిర్వహించినట్లు తెలియ జేసారు. మారుతున్న సాంకేతికతతో సంగీత కళలు కునారిల్లు తున్నాయన్నారు. ప్రోత్సాహం కరువ వ్వడంతో త్యాగరాజ స్వామి ఆరాధన చేయలేని పరిస్దితులు కూడా వచ్చాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో అన్నమాచార్య సంగీత పీఠం ఆధ్వర్యంలో ఆదివారంనాడు ప్రేమ సమా జంలో వర్ధమాన కళాకారిణి కె.నిఖితా శ్రీవల్లిచే శాస్త్రీయ సంగీత కచ్చేరి నిర్వహిస్తు న్నట్లు తెలియ జేసారు. ఈ కార్యక్రమానికి సంగీత, సాహిత్య ప్రియులందరు హాజరు కావలసిందిగా వారు కోరారు.

ఫిబ్రవరి 4, ఆదివారం

## ఓటరు నమోదు స్పెషల్ కేంపెయిన్ డే

**-విశాఖ ఉత్తర నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, ఏడిసి (జోన్) జి.వి.యమ్.సి.మూర్తి**

విశాఖపట్నం : విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్లు నమోదు అధికారి ఏడిసి (జోన్) జి.వి.యమ్.సి.మూర్తి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఫిబ్రవరి 1 నుండి 14 వరకు ఓటర్ల జాబితాలతో ఇంటింటికి వెళ్ళి ఓటర్ల సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు. సదరు సర్వేలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞాప్తి చేశారు. 21 సంవత్సరాలు నిండి, ఇంతవరకు ఓటు హక్కు లేనట్లయిన అనెగ్జర్-3 డిక్లరేషన్ చేసి ఇవ్వాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేది ఆదివారం, ఫిబ్రవరి-11వ తేది ఆదివారం బూత్‌లెవెల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. నిర్దేశించిన సమయంలో తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయుటకు అందరి సహకారం కావాలని కోరారు. సమావేశంలో సహాయ ఓటర్లు నమోదు అధికారి డి.సి.ఆర్. సోమన్నారాయణ, టి.డి.పి ప్రతినిధి పి.జాన్, వై.యస్.ఆర్.కాంగ్రెస్ ప్రతినిధి ఏ. వల్లీబాబు, రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి, బి.జె.పి. ప్రతినిధి వై. సురేష్ తదితరులు హాజరైనారు.

## ఎంపీలు రాజీనామా చేయాలి



విశాఖపట్నం: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎంపీలు రాజీనామా చేసి తెలుగుజాతి ఆత్మగౌరవం కాపాడేలా కేంద్రం మెడలు వంచాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చివరి బడ్జెట్‌లో కూడా ఆంధ్ర రాష్ట్రం పై బీజేపీకి వున్న చిత్తశుద్ధి తేలిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రం ఆత్మగౌరవం కాపాడవలసిన బాధ్యత టీడీపీపై వుందని వెల్లడించారు. మంత్రులు, ఎంపీ, పదవులకు రాజీనామా చేసే విధంగా చంద్రబాబు పిలుపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశానికి మోడీ తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సన్‌మూర్తి, రాజు యాదవ్, కె.శ్రీనివాస్, కె.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష

రోలుగుంట : ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ చైనుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీలనాయకులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో పోలింగ్ బూతుల్లో మార్పులు, చేర్పులు ఏయే గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేయాలన్న తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్




విశాఖపట్నం: పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ఆసుపత్రులు, అత్యాధునిక వైద్య పరికరాలు, లేబరేటరీలు తదితర మౌలిక వసతులను అందుబాటులోనికి తెస్తుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కెజిహెచ్‌లో ఏర్పాటు చేసిన సి.బి.నాట్ యంత్రాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. దాని పనితీరును, దీర్ఘకాలిక మన్నికకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తదితర విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల ఆరోగ్యరక్షణకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చుగావించి ఏర్పాటు చేస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకుంటూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులకు సూచించారు. తదుపరి కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ సి.బి.నాట్‌యంత్రం వల్ల క్షయవ్యాధి నిర్ధారణ జరిగి, రోగికి సత్వరమే వైద్యసేవలు అందజేసే అవకాశాలు ఏర్పడతాయన్నారు. అదేవిధంగా వ్యాధిగ్రస్తుడి క్షయవ్యాధి మందుకు లొంగుతుందా లేదా అనే విషయాన్ని రెండు గంటల వ్యవధిలోనే తెలుస్తుం దన్నారు. ప్రస్తుతం కెజిహెచ‌ు 24వగదిలో ఏర్పాటు చేయబడిందని, తదుపరి అనకాపల్లి, నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డా.వసుంధర జిల్లా క్షయ నివారణాధికారి సి.బి.నాట్ యంత్రము వ్యాధి నిర్ధారణ పనితీరు వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రమేష్, కెజిహెచ్ సూపరిం టెండెంటు డా.జి.అర్జున, పలువురు డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి కోసమే చంద్రన్న ముందడుగు



దళిత వాడల్లో పర్యటిస్తున్న ఎంపిపి

నర్సీపట్నం : దళితుల అభివృద్ధి కోసమే చంద్రన్న ముందడుగు కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. చంద్రన్న ముందడుగు దళితతేజం - తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమలాపురం పంచాయతీలో నిర్వహించారు. గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ పర్యటించారు.

ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. కొందరు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోవడంపై ఆమెకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు గంగాధర్, ముందడుగు కమిటీ మెంబరు కోడి జ్యోతి, లాలం గోవిందు, రాయి పెదబాబు, పోలుపర్తి వెంకునాయుడు, చిందాడ అప్పారావు పాల్గొన్నారు.

## జీవిత భీమాపై ఇంటింట ప్రచారం




చోడవరం : జీవిత భీమాతో భవిష్యత్తును హాయిగా, ఆనందమయింగా గడపవచ్చునని స్థానిక జీవిత భీమా శాఖ బ్రాంచి మేనేజరు రవికుమార్ అన్నారు. జీవిత భీమాపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మేనేజరు రవికుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక భీమా రక్షణ, ఎక్కువ రాబడులు అందించే పలు పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆదాయపన్ను రాయితీనిచ్చే పాలసీలు కూడా మార్చి వరకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.నారాయణరావు, బి.అప్పారావు, గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి ఢిల్లీ ప్రొఫెసర్ గీతం సందర్శన

సాగర్‌నగర్: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఢిల్లీ ) సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుకుమర్ మిశ్రా శనివారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. పరిశోధనలకు గీతం ఇస్తున్న ప్రాముఖ్యత అభినందనీయమని, యవ పరిశోధకులు పరిశోధనా ప్రాజక్టుల ద్వారా విశ్వవిద్యాలయానికి మరింత పేరుతేవాలని సూచించారు. ఈ సంరర్భంగా ప్రొఫెసర్ మిశ్రాను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్ రావు సన్మానించారు. కార్యక్రమంలో యు.జి.సి మరియు పరిశోధనా వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. రామకృష్ణ పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకం లభిస్తే భారత్ నుంచి పారిశ్రామిక వేత్తలు

### గీతం'వర్సిటి సదస్సులో బోస్టన్ ప్రొఫెసర్




సాగర్‌నగర్: భారతీయ యువతరంలో నూతన ఆవిష్కరణలకు అనువైన ఆలోచనలు, విషయ పరిజ్ఞానం దండిగా ఉన్నాయని అయితే వారికి కావలసినదల్లా సరిఅయిన దిశగా దిశా నిర్ధేశం చేయడమేనని బోస్టన్ లోని నార్త్ ఈ స్టన్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విభాగం ప్రొఫెసర్ గ్రెగరీ కొల్లియర్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 'బిజినెస్ మోడల్ ఇన్నోవేషన్' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలో తాను చూపిన చురుకైన యువ పారిశ్రామిక వేత్తలలో అధికశాతం మంది భారత్‌కు సంబంధించిన వారేనని ఆయన పేర్కొన్నారు. నవ్య ఆలోచనలను ప్రోత్సహించడానికి ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలు ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాయన్నారు. గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో యువజనులు భారత్‌లో ఉన్నారని యువశక్తిని సరి అయిన దిశగా నడిపించడానికి స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి ప్రాజెక్టు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఆకాష్ సిన్హా మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు వాణిజ్య విలువలు పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నార్త్-ఈస్టన్ యూనివర్సిటీ సలహాదారు వంగే గెడ్డ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల కోసం ప్రత్యేకంగా తమ విశ్వవిద్యాలయంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు ప్రసంగించారు.

## సివిల్స్‌లో విజయ సాధనపై 16న గీతంలో అవగాహన

విశాఖపట్నం: సివిల్స్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలలో విజయం ఏ విధంగా సాధించాలి అనే అంశంపై నిపుణుల సూచనలు, సలహాలను అందించే విధంగా గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16, 17 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ డైరక్టర్ (ఇన్‌ఛార్జి) డాక్టర్ రోజెట్టా జోసెఫ్ తెలిపారు. భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వ శాఖ డిప్యూటి డైరక్టర్‌గా ఉన్న ఎమ్.బాలలత ఈ కార్యక్రమంలో విద్యార్ధులకు దిశా నిర్ధేశం చేస్తారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి యువ విజయ సాధకురాలిగా అవార్డు అందుకున్న ఎమ్.బాలలత ఎందరికో స్ఫూర్తిగా నిలవడంతో పాటు పలువురు సివిల్ సర్వీసెస్‌లో ర్యాంకులు సాధించడానికి మార్గదర్శిగా వ్యవహరించారని తెలిపారు. ఆసక్తిగల నగరంలోని యువత ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుగా ఈ నెల 12వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం మొబైల్ నెం. 492187303 ని లేదా గాంధియన్ స్టడీస్ కార్యాలయం 08912840317 ను సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధి ఆశాజనకం

### ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం:పట్టణ రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేసేందుకు మార్గం సుగమంగానే ఉందని విజయనగరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మీసాలగీత ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం సాయత్రం కలక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో విజయనగరం శాసనసభ నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పంచాయితీలో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని తలపెట్టామని ఇప్పటికే 7.5 కిలోమీటర్ల మేర రోడ్లు పూర్తి అయ్యాయని మిగిన 2.5 కిలీమీటర్ల రోడ్లు మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

పట్టణపరిధిలో 100కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తిచేస్తున్నామని అయితే కొన్ని అడ్డంకులు వస్తున్నాయని అయినా వాటిని అధిగమించి ముందుకు వెళ్లామన్నారు. వివిధ శాఖల, అభివృద్ధి పనులను, సంక్షేమ పతకాల పథకాలు అమలు తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌మన్ ప్రసాదులరామకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ సైలాడ త్రినాధ్, జెడ్పీటిసి. టుంపిల్లి రమణ ఏ.జె.సి. నాగేశ్వరరావు వివిధ గ్రామీణ ప్రాంతాలనుంచి సర్పంచుల, అధికారలుఉ హాజరైయ్యారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

### PUBLIC NOTICE

Under the instructions of my client Bandalamudi Venkateswara Rao Chowdary son of Veerayya, D.No.1-9-8/4, New Venkojipalem, Near Sanjivayya Hospital, Visakhapatnam. I am issuing this public notice as follows.

The general public are hereby informed by my client has acquired the property through a Registered Sale Deed dated 28-10-2003 vide document No.3984/2003 executed by Jaladi Kishore Kumar an extent of 133.33Sq.yards and Kavuri Krishna Murthy an extent of 133.33Sq.yards has purchased under Registered Sale Deed dated 28-10-2003 vide document No.3983/2003 executed by Jaladi Kishore Kumar with absolute rights and put my client in possession and enjoyment of the property on the date of sale deed itself. Subsequently my client has lost his original link documents i.e., Registered sale deed dated 18.12.1990 vide deed No.10898/1990 at MVP Colony duly executed by Vandrasi Narasinga Rao and others in favour of Jaladi Kishore Kumar with regard to the property A Site of an extent of 266.66Sq.yds covered by SURVEY:7/8, PLOT No.91A, situated in MADHURAWADA Village, Visakhapatnam. Anybody traced the above document please hand over the same to the above address or my client's address mentioned above.

Hence Any body is having any claim, right, title or interest in respect of below mentioned property and may be informed to the under signed, with necessary documentary proof of their interest, within seven days of this publication, failing which it shall be presumed that there are no tenable claims/objections as it is free hold. Any subsequent claims shall not bind my client.

**SCHEDULE**

A Site of an extent of 266.66Sq.yds covered by SURVEY:7/8 PLOT No.91A, situated in MADHURAWADA Village, Visakhapatnam. Boundaries are EXTENT: 266.66Sq.Yards Bounders:(N): ROAD (S) Others site(E): Site of Vandrasi Atchiyyamma (W): PLOT NO 91.

K.Sri Krishna Rayulu
Advocate
Plot No.203,
Seetharama Raju Enclave,Sai Nilayam,
Opp:Prince Hotel, Ranga Street,
Dabagardens
Visakhapatnam-530 020
Phone No:0891-2751575
Cell No:98494-85716

## అగ్రహారంలో ఇంటింట ప్రచారాలు




యానాం : బేటీబచావో బేటీ పడావో పై అగ్రహారం పరిసర గ్రామాలలో ఇంటింట ప్రచారాలు నిర్వహించారు. శనివారం ఉదయం సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘ సభ్యులు, చైల్డ్‌లైన్ సభ్యులు ప్రచారం నిర్వహించారు. అగ్రహారం, కొత్తపేట, భీమ్‌నగర్, యు.కె.వి.నగర్, బెజవాడ గార్డెన్స్‌లో ప్రజలలో అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీచేస్తు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం అమలు పరుస్తున్న తీరుపై సిపిఐ ఆందోళన

భీమునిపట్నం : కేంద్రం అమలు పరుస్తున్న తీరుకి నిరసనగా సిపిఐ భీమిలి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబూరావు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల వేరు అయినప్పుడు ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినట్లు తెలిపారు. కాని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనీ తెలిపారు. అంతే కాకుండా రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించక పోవడం చాలా దారుణమనీ అన్నారు. దేశం లోని 11 కార్మిక సంఘాలు 12 డిమాండ్లు పరిగణనలోకి తీసుకుని కేటాయిం పులు కూడా చేయలేదనీ చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, టిడిపి లకు ప్రజలు తగిన బుద్ది చెపుతారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ద్వార కృష్ణ, నాగోతి అప్పలరాజు, సరగడ ఈశ్వర్రావు, చిల్ల అప్పలసూరి, తదితరులు పాల్గొన్నారు.

### పార్ట్నర్‌షిప్ సుమిత్-2018 కొరకు వాహనాల సేకరణ కోసం

## ట్రావెల్ ఏజన్సీస్‌కు కొటేషన్ స్వీకరణ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పార్ట్నర్‌షిప్ సుమిత్-2018 విశాఖపట్నంలో ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించబడును. ఎ.పి.ఐ.ఐ.సి గ్రౌండ్‌లో జరుపబడును. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర రాష్ట్ర మంత్రులు మరియు అనుబంధ సంస్థలకు చెందిన వివిధ దేశాలకు చెందిన సుమారు 2000 ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్నారని అంచనా వేయబడినది.

ఈ కార్యక్రమానికి వచ్చువారిని విశాఖ ఎయిర్‌పోర్టు నుండి వారికి ఏర్పాటుచేయబడిన వివిధ హెూటల్స్‌కు మరియు సమిట్ జరుగు ఎపిఐఐసి గ్రౌండుకు రవాణా నిమిత్తం పెద్ద కారులు హెచ్ బ్యాక్ కార్లు, చిన్న కార్లు సేదన్ మరియు ఎస్‌యువిలు అవసరమైనవి. కావున వీటిని సరఫరా నిమిత్తం వివిధ ట్రావెల్ ఏజన్సీన్ నుండి కొటేషన్లను ఆహ్వానించబడుచున్నవి.

కొటేషన్లను వేసేవారు ఈ క్రింది వాటిని దృష్టిలో పెట్టుకోవాలి

1. వాహనం డ్రైవర్లు తెల్ల యునీఫారం ధరించాలి, 2. వాహనాలు వారి యజమాని పేరునగాని, సంస్థ పేరున గాని ఉండాలి , వారికి 5 నుండి 10 వాహనాలు 5 సీటింగ్ కెపాసిటిలో ఉండాలి. 3. ప్రతివాహనం మోటారు క్యాబు (5 సీటింగ్ కెపాసిటీ నుండి 7 సీటింగ్ కెపాసిటి), మ్యక్సి క్యాబు (8 నుండి 9 సీటింగ్)తో పాటుగా ఫిట్నెస్ సర్టిఫికేటు, ట్యాక్స్, ఇన్సురెన్స్, పర్మిట్ కూడా ఉండాలి, 4. నాన్‌ట్రాన్స్ పోర్టు వాహనాలు అద్దెకొరకు వాడకూడదు అవి స్వచ్ఛంగా సొంతా నికే వాడాలి. 5. కొటేషన్ ఇచ్చేటప్పుడు రాత్రి అయ్యే అద్దె ఛార్జీలు కూడా అందులో పొందు పరచాలి, 6. గవర్నమెంట్ బడ్జెట్ ఇచ్చినప్పుడు బిల్స్ అన్ని కూడా చెల్లించబడును.

ఈ కొటేషన్లు ఉపరవాణా కమీషనర్ కార్యా లయంలో ఎం.మాంధాట్ ఇన్‌ఛార్జి ఆర్‌టిఒ, మద్రిపాలెం, మాధవరదార, విశాఖపట్నం. పనిదినములలో ఉదయం 10.30 గం. నుండి 3.00 గం. వరకు దాఖలుచేయగలరు. ఆఖరు తేదీ 12-02-2018 మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కొటేషన్లు తీసుకోబడును. ఈ వివరాలు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎపిట్రాన్స్‌పోర్టు.ఒఆర్‌జిలో పొందుపరచడమేనది.

## తాను చదువుకున్న స్కూలు ఋణం తీర్చుకున్న ఐఇ కుమార్



రావులపాలెం : బడి ఋణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా మండల పరిధి ఊబలంక గ్రామానికి చెందిన ఐఇ కుమార్ తన తల్లి ఇసుకపట్ల కృపావతి జ్ఞాపకార్థం ఊబలంక నెం.1ఎమ్‌పిపి స్కూలుకు స్కూలు అభివృద్ధి నిమిత్తం, నూతనంగా నిర్మించుచున్న భవన నిర్మాణానికి 10 లక్షలు విరాళం అందజేసారు. ఈ ఈ సందర్భముగా చెక్కును రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి. శ్రీనివాస్, ఉ.ఎ.ఎస్.కు అందజేసారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎస్. అబ్రహం, జిల్లా సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి మేకా శేషగిరిలు రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ కుమార్ సేవలను అభినందించి, దుస్సాలువాతో సత్కరించి, ప్రసంసాపత్రన్ని ప్రభుత్వం తరపున అందించారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 37 కోట్ల రూపాయలు ఈ పథకం ద్వారా సంక్రమించిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు తను చదువుకున్న స్కూలు ఎంతోకొంత సహాయపడి తను చదువు కున్న స్కూలు ఋణం తీర్చుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ వెంకటరావు, మండల విద్యాశాఖాధికారి, స్థానిక హెచ్‌ఎమ్ జోసెఫ్, రిటైర్డ్ మేజర్ నేకూరి మల్లేశ్వరరావు, ప్రగతి రామిరెడ్డి, అమలాపురం డివైఈఓ అన్నా మినిస్ట్రీస్ అడ్మినిస్ట్రేటర్ రాజేష్‌కుమార్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ వికాస పరీక్షకు 311మంది హాజరు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో ఈ సంవత్సరం మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాదించేందుకు ప్రజా వికాసం పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుంది అని ప్రముఖ న్యాయవాది ఆకాశం.మల్లీశ్వరావు అన్నారు. శనివారం మధ్యాహ్నం శంఖవరం మండలంలోని గల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు311 మంది విద్యార్థుల కు భారత విద్యార్థి ఫెడరేషన్ )ఆధ్వర్యంలో శంఖవరం హైస్కూల్ ఎపి మోడల్ స్కూల్ కత్తి పూడి హై స్కూల్ అన్నవరం దేవస్థానం హైస్కూల్ స్థానిక రావి చెట్టు వద్ద ఉన్న జెడ్ పి హెచ్ హై స్కూల్ లలోపరీక్షలు నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు ఆలోచన శక్తిని పెంపొం దించి కోవాలని ఇటువంటి పరీక్షలు నిర్వ హించడంవల్ల వారిలో పోటీతత్వం పెరుగు తుంది అని దీని ద్వారా వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీయవచ్చునని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎమ్ గంగా సూరిబాబు. మండల కార్యదర్శి శివరాజు ఎస్ ఎఫ్ ఐ నాయకులు హేమంతు కుసరాజు చిట్టిబాబు సూరిబాబు తదితరులు పాల్గున్నారు.

## బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా

తాళ్లరేవు : కేంద్రప్రభుత్వం విడుదలచేసిన బడ్జెట్‌లో కార్మికులు, రైతులకు ప్రయోజనంలేని విధంగా బడ్జెట్ ఉందని దానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహ శీల్దారు కార్యాలయంవద్ద మండల కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్‌లతోకూడిన వినతి పత్రాన్ని తహశీల్దారుకు అందచేశారు. కేంద్రప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు తెలియాజేశారు. ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి పి. ఈశ్వరరావు, కౌవలరైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లి రాజబాబు, అదృష్టదీపుకుడు, మందనక్క తణుకురాజు, సం గాడి కళావతి, ఐ మంగామణి, కె.అరుణా, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా వారోత్సవాలు




భీమునిపట్నం : ఈ నెల 1 నుంచి 7 వరకు రహదారి భద్రతా వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా శనివారం తగరపువలస లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ వెంకటరావు వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నను సరించి వాహనాలు నడపాలని అన్నారు. బైక్ మీద వెళ్ళే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ , అదేవిధంగా నాలుగు చక్రాలవాహనాలు నడపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలనీ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్. ఐ. రామదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ

భీమునిపట్నం : భీమిలి మండలం లోని మజ్జివలస జడ్పీ ఉన్నత పాఠశాల కు స్వామి జ్ఞానానంద స్వచ్ఛంద సంస్థ ద్వారా గంటా ప్రతినిధి చిక్కాల విజయ్ బాబు 4 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కష్టపడి పనిచేసి తన కాళ్ళమీద నిలబడాలనీ తెలిపారు. ఈ రోజుల్లో మహిళలు సంపాదించి ఎవరిపైనా ఆధారపడకుండా బ్రతుకు తున్నట్లు తెలిపారు.అలాగే దళిత తేజం రెండవ రోజు మజ్జివలస లో అంబేద్కర్ విగ్రహానికి ఇన్ ఛార్జ్ చిక్కాల విజయ్ బాబు,ఎం.పి.పి యరబాల క్రిష్ణవేణి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఇంకా మజ్జివలస జడ్పీ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యా ర్థులకు స్టడీ మెటిరియల్ అందజేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి, జడ్పీటీసీ సరగడ అప్పారావు, మాజీ ఎంపిపి గాడు వెంకటప్పడు, సర్పంచి వజ్రకుమార్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా కార్డులు పంపిణి




భీమునిపట్నం : స్థానిక వార్డు నెం 23వార్డు లో భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు కార్యదర్శులు గంటా.నూకరాజు, గాడు. సన్యాసి నాయుడులు చంద్రన్న భీమా కార్డులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కోండ్రు.శేఖర్, దాసరి.వెంకటరావు, మారోజు సంజీవ్, కనకల.అప్పలనాయుడు, వియ్యపు.పోతురాజు, గూడపు. రాజు, గిడుతూరి.శ్రీనివాసరావు, కనకల.అప్పలనాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 12 వ తేదీ కలెక్టరేట్ నందు రజక మహా గర్జన

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారము ఆంధ్రప్రదేశ్ శ్రీ రజక పరిరక్షణ ఐక్య వేదిక కన్వీనర్ ఇరుసుమళ్ళ.విష్ణు ఆద్వర్యంలో 12వ తేదీ సోమవారం ఉదయం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు రజక మహా గర్జన సభకు రజకుల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఉద్యోగ పెన్షనర్లు, ఇతర చేతి వృత్తి వారు మరియు రజక సోదరి, సోదరులు అందరూ రజక మహా సభకు విచ్చేయాలని రజక కన్వీనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి.బాబ్జి, ఓదూరి.శ్రీనివాస్, కాజులూరి.బాబి, తాతపూడి. బాబూరావు, కడమి.సత్తిబాబు, కేశనకూర్తి. రఘుబాబు, కలిదిండి. చందు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఓటు హక్కును కలిప్పించాలి



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం లో 18 ఏళ్ళు నిండిన యువతకు ఓటు హక్కును కలిప్పించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సుబ్బరాజు అన్నారు. భీమిలి తహశీల్దార్ కార్యాలయంలో ఈ రోజు సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సుబ్బరాజు మాట్లాడుతూ ఈ నెల నాలుగు నుంచి పదకొండు తేదిల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ నెల 14 లోగా ఓటరు జాభితాలో మార్పులు, చేరుప్పులకు అవకాశం కలిప్పిస్తున్నటు తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసాక మార్చి 24 న తుది జాభితాను ప్రకటిస్తామని ఆయన అన్నారు ఇందులో తహశీల్దార్ గంగాదర్‌రావు, ఎలక్షన్ డి.టి. విజయలక్ష్మి, భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా.నూకరాజు ,టి.డి.పి.నాయుకులు గిడుతూరి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయుకులు రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు ప్రోత్సహిస్తే శిక్షలు



యానాం : నియోజకవర్గంలో బాల్యవివాహాలు ప్రోత్సహించినా, వాటికి ఎవరు సహకరించినా కఠినమైన శిక్షలు తప్పవని యానాం సిఐ గిడ్ల సత్యనారాయణ హెచరించారు. శనివారం ఉదయం మహిళా శిశుసంక్షేమశాఖ, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో మతపెద్దలకు, గ్రామ పెద్దలకు బేటీబచావోర, బేటీపడావోపై అవగాహన కార్య క్రమానికి సిఐ గిడ్ల సత్యనారాయణ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని అయినప్పటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటి నిరోదానికి 2006 చట్ట ప్రకారం రెండు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుం దని హెచ్చరించారు. వివాహాలు చేసేటప్పుడు అమ్మయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు వయస్సు ఉండేలా చూసుకోవా లని అలా కాకుండా ప్రలోభాలకు లొంగిపోయి వివాహాలుచేస్తే శిక్షలో వారు భాగస్వాములు అవుతారని తెలిపారు. ఆడవారి ప్రాముఖ్యత గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైగీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌పి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్డిన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. సుబ్బారావు, మల్లాడి వీరాస్వామి, వివిధ గ్రామాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జర్నలిస్టులకు ఉచిత వైద్యపరీక్షలు



విశాఖపట్నం : అవగాహనతో క్యాన్సర్ వ్యాధికి చెక్ పెట్టవచ్చునని మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో ఏటా ఏడు లక్షల మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఇందులో 5.5 లక్షల మంది మృతి చెందుతున్నారన్నారు. ప్రధానంగా రొమ్ము గర్భాశయ, ముఖద్వార, నోరు, ఊపిరితిత్తులు, పెద్దపేగు, మలద్వార క్యాన్సర్లు అధికంగా నమోదవుతున్నాయన్నారు. అయితే క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి, వ్యాధి నిర్ధారణ, నిరోధం కోసం ఏటా ఫిబ్రవరి 4న క్యాన్సర్ దినంగా పాటిస్తున్నామన్నారు. క్యాన్సర్ వైద్యులు కాశ్యప్, ముత్తలువ్యాధి లక్షణాలు, చికిత్స అవగాహనపై విఫలంగా తెలియజేశారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. విద్య, వైద్యం, క్రీడలకు, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. విజెఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి జర్నలిస్టుల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసామన్నారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ వద్ద ఈ ఉచిత శిబిరం ప్రారంభ మవుతుందన్నారు. కావున జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విజెఎఫ్ ఉపాధ్యక్షులు, ఆర్. నాగరాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, డేవిడ్, ఈశ్వరరావు, ఎంఎస్‌ఆర్ ప్రసాద్, గజాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకకొండ సత్యదేవుని దేవస్థానానికి రూ. 7 కోట్లతో రహదారి



విశాఖపట్నం : విశాఖదక్షిణం 23వ వార్డు, ఇసుకకొండ సత్యదేవుని దేవస్థానంకు రూ. 7 కోట్లతో రహదారిని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 8న మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. జెడ్‌సి సోమ్మన్నారాయణ, ఈఈ గణేష్‌కుమార్, దేవస్థానం ఈఒ శిరీష చైర్మన్ విన్నకోట రామూర్తి, ఇతర అధికారులతో కలిసి ఆయన శనివారం రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. పూర్ణామార్కెట్ మీదుగా సత్యదేవుని దేవస్థానం వరకు రహదారి నిర్మాణం ఎలాఉంటుందో అధికారులతో చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుం దన్నారు. దేవస్థానంకు రహదారి నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆంధ్ర విశ్వవిద్యా లయం ఇంజనీరింగ్ విభాగం సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులకు ఇక ఇబ్బందులు ఉండవని స్పష్టంచేశారు. వార్డు అధ్యక్షుడు రామారెడ్డి, బుచ్చారామారెడ్డి, చిన రెహమాన్, ధర్మకర్తలు వెంకటరెడ్డి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

### క్రీడా మైదానం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిపి, ఎండిఓ




ఆలమూరు : మండల పరిధి జొన్నాడ జెడ్.పి. హైస్కూల్‌లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన క్రీడా మైదానం అభివృద్ధి పనులను శనివారం ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మితో కలసి ఎండిఓ నాతి బుజ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ ఈ క్రీడా మైదానంలో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, జాగింగ్ ట్రాక్ అభివృద్ధి చేయుట జరుగుతుందని వివరించారు. అనంతరం హైస్కూల్ లో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని కూడా పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, ఏపిఓ ఎ.వి.రామారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శనివారం విశాఖ సాగర తీరంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ దృశ్యమాలిక







హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని
జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



కార్యక్రమానికి హాజరైన మంత్రి గంటా, సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ తదితరులు



హనుమాన్ చాలీసా పారాయణ చేస్తున్న భక్తబృందం
విశాఖ సముద్రాన్ని తలపింపజేస్తున్న భక్తజన సంద్రం

## దేవరాపల్లిలో సరుగుడు రైతులు రాస్తారోకో

దేవరాపల్లి : సరుగుడు పంటకు మద్దతు ధర ప్రకటేంచేంత వరకు జిల్లా వ్యాప్తంగా దశలవారీ అందోళన చేస్తామని రైతులు ,ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు .మండల కేంద్రం దేవరాపల్లిలో శనివారం సరుగుడు రైతులు రాస్తారోకో చేసారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి డి .వెంకన్న మాట్లాడుతూ సోలాబ్, సరుగుడు ,నీలగిరి పంటలకు మద్దతు ధర ప్రకటించేంత వరకు అందోళన చేస్తామని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతాంగం పండించింది పంటలకు మద్దతు ధర ,రుణమాపీలు ,కౌలు రైతుల సమస్యల పరిష్కరం అయ్యే విధంగా లేదని ఆవేదన వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో గిరిజన సంఘము రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి హెచ్ .రాజు ,కేవీపీస్ జిల్లా నాయకులు కాటపల్లి అప్పారావు ,రైతు సంఘము నాయకులు జె .సన్నిబాబు తదితరులు పాల్గోన్నారు .



*పలాస నియోజకవర్గం బ్రాహ్మణతర్లకు చెందిన డోకి హరీష్ ఇటీవల మృతిచెందడంతో హరీష్ కుటుంబానికి పరామర్శించి ప్రభుత్వం తరుపున 3 లక్షలు రూపాయలు చెక్కు అందించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శ్యాంసుందర్ శివాజీ, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్నాయుడు, తెదేపా జిల్లా పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీష*



*నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం, సంతబోమ్మాళి మండలం మేఘవరం కు చెందిన యువకులు సిరిగిడి రామారావు, సూరాడ రాజు మేఘవరం విలేజ్ యాప్, వెబ్ సైట్ తయారు చేసి అందులో గ్రామానికి చెందిన అన్ని వివరాలు, ప్రభుత్వ పథకాలు, అందరికీ తెలుసుకొనెందుకు వీలుగా తయారు చేసి మంత్రి కార్యాలయం లో ఆవిష్కరణ చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి క్రింజరాపు అచ్చెన్నాయుడు*

## ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలకు బ్యాంకులు ప్రాధాన్యతనివ్వాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ ప్రకాష్

### - స్టాండప్ ఇండియా, ముద్రా రుణాలలో నిర్లక్ష్యం - బ్యాంకర్లపై పార్లమెంటు సభ్యుల ఆగ్రహం



విశాఖపట్నం : ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలైన పెట్టుబడి నిధి, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అందరికీ గృహాలు, పంట రుణాలు, రైతు రుణమాఫీ తదితర పథకాలకు బ్యాంకులు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. బ్యాంకు వారీగా, పథకం వారీగా సమీక్షిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులకు అందించడంలో బ్యాంకులు అలసత్వం వహించకూడదని అన్నారు. రైతులకు అందించేరుణాలు, ఫసల్ బీమా యోజన, యాంత్రీకరణకు సంబంధించి బ్యాంకు అధికారులు రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని కోరారు.

బ్యాంకు వారిగా నిర్దేశించిన లక్ష్యాలను ఇంతవరకూ 24 శాతం మాత్రమే సాధించడం జరిగిందని, గడువులోగా శత శాతంసాధించి ప్రభుత్వ పథకాలను సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లా అధికారుల సమన్వయంతో పథకాలపై ప్రచారం కూడా చేయాలని బ్యాంకర్లను కోరారు.

పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ స్టాండప్ ఇండియా పథకం కింద ఎంతమందికి రుణాలు మంజూరు చేశారని బ్యాంకు వారీగా ఆరా తీశారు. జనవరి నెలాఖరు నాటికి 370 దరఖాస్తులు అందగా 342 మందికి 88 కోట్ల రూపాయలను మంజూరు చేయడంపై ఎం.పీ. ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 755 బ్రాంచీలు వున్నాయని, ప్రతీ బ్రాంచి నుండి ఒక ఎస్.సి., ఒక ఎస్.టి., ఒక మహిళకు కనీసం రుణాలందించినా ఆ సంఖ్య 2 వేలు దాటాలని అన్నారు. ముద్రా రుణాలపై మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారులు, కూరగాయల వ్యాపారులు వీధుల్లో తిరిగి అమ్మే వారిని గుర్తించి వారికి చిన్న చిన్న రుణాలు అందిస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ముద్రా రుణాల లక్ష్యంపై బ్యాంకర్లు అవగాహన పెంచుకోవాలని, ఎలాంటి కొర్రీలు వేయకుండా ఈ రుణాలు అందించాలని ఆదేశించారు. ఈ పథక నియంత్రణాధికారులంతా వాటి ప్రగతి నివేదికలను లీడ్ జిల్లా మేనేజర్‌కు అందజేయాలని సూచించారు.

పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బ్యాంకర్లు వారి పరిధిలో ప్రచారం గావించాలని, ప్రజలను మోటివేట్ చేసి పథకాలు వినియోగించుకునేలా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బ్యాంకర్ల సమావేశం నిర్వహించాలని, తద్వారా ప్రజలకు అవగాహన పెరుగుతుందని, త్వరలో నిర్వహించేలా చూడమని లీడ్ జిల్లా మేనేజర్‌ను కోరారు.

ఈ సమావేశంలో జేసీ-2 డా. సిరి, లీడ్ జిల్లా మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి, ఆర్‌బిఐ నాబార్డు ప్రతినిధులు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు హాజరైనారు. ఈ సందర్భంగా రుణాల మంజూరులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్‌బిఐ ఆంధ్రా, బ్యాంకు, డీసీసీబీ కెనరా బ్యాంకు ప్రతినిధులను అభినందిస్తూ వారిని సత్కరించారు.



*స్వఛ్ఛ భారత్‌ను స్ఫూర్తిగా తీసుకొని బ్రాండిక్స్ యాజమాన్యం నిర్వహిస్తున్న స్వఛ్ఛ బ్రామడిక్స్ కార్యక్రమంలో బాగంగా బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి కార్మికులతో కలిసి శనివారం బ్రాండిక్స్ ఆవరణలో కిలోమీటర్ దూరంలో రోడ్డుకిరువైపులా పరిశుభ్రంచేసారు.*

# విశ్వవిజేత భారత్

మౌంట్ మౌంగనుయ్ (న్యూజిలాండ్): అండర్19 ప్రపంచకప్‌లో భారత యువ ఆటగాళ్లు చరిత్ర సృష్టించారు. టోర్నీలో అసాధారణ రీతిలో ఆడుతూ ఫైనల్‌కు దూసుకొచ్చిన భారత్ ఒక్క ఓటమి కూడా లేకుండా విశ్వ విజేతగా నిలిచింది. ఫైనల్లో ప్రత్యర్థి ఆసీస్‌పై 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి.. నాలుగోసారి అండర్19 ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. 6 ఏళ్ల తర్వాత భారత్ తిరిగి ప్రపంచకప్‌ను అందుకుంది. జట్టులోని ఒక్కో సభ్యుడికి రూ.30 లక్షలు, కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు రూ.50లక్షలు, సహాయ సిబ్బందిలోని ఒక్కొక్కరికి రూ.20లక్షలు అందిస్తున్నట్లు బీసీసీఐ ట్విటర్ ద్వారా వెల్లడించింది. 2016లో భారత్ వెస్టిండీస్ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.

**మన్‌జోత్ కల్రా వీరోచిత శతకం..**

ఆసీస్ నిర్దేశించిన 217 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు మన్‌జోత్ కల్రాపృథ్వీ షా శుభారంభం ఇచ్చారు. ఈ ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఏ ఒక్క దశలోనూ ఆసీస్ బౌలర్లు భారత్‌పై ఒత్తిడి తీసుకురాలేకపోయారు. వీలు చిక్కినప్పుడల్లా కల్రా చూడ చక్కటి షాట్లు కొడుతూ స్కోరు బోర్డును పరిగెత్తించాడు. 11.4వ ఓవర్ వద్ద పృథ్వీ షా(29) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్(31) అనవసర షాట్‌కు యత్నించి బౌల్డయ్యాడు. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన హార్విక్ దేశాయ్ కల్రాకు అండగా నిలిచాడు. ఇద్దరూ కలిసి ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. 39వ ఓవర్లో కల్రా (101; 102 బంతుల్లో, 8/4, 3/6) శతకాన్ని పూర్తి చేశాడు. అండర్19 ప్రపంచకప్ ఫైనల్లో శతకం సాధించిన అతి తక్కువ మంది ఆటగాళ్ల జాబితాలో కల్రా చోటు దక్కించుకున్నాడు. అదే ఓవర్‌లో 5వ బంతిని ఎదుర్కొన్న దేశాయ్ దాన్ని బౌండరీకి తరలించి భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందించాడు. ఆసీస్ బౌలర్లు ఇవాన్స్, ఉప్పల్ చెరో వికెట్ దక్కించుకున్నారు.

**మెర్లో ఒంటరి పోరాటం..**

అంతకుముందు టాస్ గెలిచిన ఆసీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన ఈ పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు భారీ స్కోరు నమోదు చేయడం ఖాయం అనుకున్నారు. కానీ, భారత బౌలర్లు ఆసీస్‌ను శాసించారు. ఇషాన్ పోరెల్ స్వల్ప వ్యవధిలోనే ఆసీస్ ఓపెనర్లు బ్రయాంత్(14), ఎడ్వర్డ్స్(28)ను పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత వచ్చిన మెర్లో ఒంటరి పోరాటం చేశాడు. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు.

ఈ క్రమంలోనే అతడు అర్ధశతకాన్ని నమోదు చేశాడు. 45.3 వద్ద అనుకుల్ రాయ్ వేసిన బంతిని ఎదుర్కొన్న మెర్లో 76 (102 బంతుల్లో, 6x4) శివ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మిగతా ఆటగాళ్లు ఎవరూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. అంతేకాదు వచ్చిన వాళ్లు ఎక్కువ సమయం క్రీజులో నిలిచేందుకు ప్రయత్నించలేదు. దీంతో ఆ జట్టు 47.2 ఓవర్లలో 216 పరుగులకే కుప్పకూలింది. నాగర్‌కోటి, ఇషాన్ పోరెల్, శివసింగ్, అనుకుల్ రాయ్ తలో రెండు వికెట్లు దక్కించుకోగా శివమ్ మావి ఒక వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.












## ఈ విజయం పట్ల గర్వంగా ఉంది : ద్రావిడ్

మౌంట్ మాంగనీ: అండర్-19 వరల్డ్‌కప్‌ను భారత యువ జట్టు గెలవడంపై ఆ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఆనంద వ్యక్తం చేశారు. విజయానంతరం మాట్లాడుతూ.. కుర్రాళ్ల ఆట పట్ల గర్వంగా ఫీలవుతున్నాను. ఈ విజయంలో సహాయక సిబ్బంది పాత్ర మరవలేనిది. గత 14 నెలలుగా మేం కష్టపడ్డాం. ఈ గెలుపునకు మేం అర్హులమే. ఈ విజయం ఆటగాళ్లకు చిరకాలం గుర్తుండిపోయేదే. ఇక కుర్రాళ్లుకు ఈ విజయం ఓ తీపి గుర్తే కాకుండా వారి భవిష్యత్తును నిర్దేశిస్తుంది. వారి కెరీర్‌లో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకుంటారు. కోచ్‌గా చాల శ్రద్ధ వహించాను. దీనికి ఇతర సహాయక సిబ్బంది చాలా మద్దతిచ్చారు.

మా ప్రయత్నం అద్భుతాన్ని ఇచ్చింది. జట్టు సహాయక సిబ్బందిలో నేను ఉన్నందుకు గర్వంగా ఫీలవుతున్నాను. కుర్రాళ్లకు ఏం కావాలో అదే అందించాం. వారు మైదానంలో అద్భుతంగా రాణించారు. అని ద్రవిడ్ ఆనందం వ్యక్తం చేశారు. నాలుగోసారి వరల్డ్ కప్‌ను ఖాతాలో వేసుకుని అత్యధిక ట్రోఫీలు గెలిచిన జట్టుగా భారత జట్టు కొత్త చరిత్ర సృష్టించింది.

# భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పండి

### యువతకు స్ఫూర్తిదాయకం కావాలి
### కిలిమంజారో అధిరోహకులకు కలెక్టర్ అభినందన



విశాఖపట్నం : ఆఫ్రికా ఖండంలోనే ఎత్తయిన కిలిమంజారో పర్వతాని& ఇటీవల అధిరోహించిన విశాఖ జిల్లాకు చెందిన సబ్బవరం, గొలుగొండ, నక్కపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ శనివారం అభినందించారు.

ఈ సందర్భంగా అత్యంత ధైర్య సాహసాలతో కేవలం ఎనిమిది గంటల్లో 5895 మీటర్ల ఎత్తయిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం సామాన్యమైన విషయం కాదని అన్నారు. వీరు మరెంతో మంది యువతకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

మన రాష్ట్రానికి చెందిన మొత్తం 15 మందిలో విశాఖ జిల్లా నుండి నలుగురు ఉండడం విశేషం. నలుగురితో కూడిన ఈ పర్వతారోహణ బృందం బుధవారం విశాఖ జిల్లాకు చేరుకుని, శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ బృందం గత నెల జనవరి 18న ఆఫ్రికాకు పయనమై జనవరి 25న కిలిమంజారో పర్వత ప్రాంతానికి చేరుకున్నారు. అదే రోజు అర్ధరాత్రి 12 గంటలకు పర్వతారోహణ ప్రారంభించి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం రోజు ఉదయం 8 గంటలకు కిలిమంజారో శిఖరాన్ని చేరుకుని 1350 అడుగుల భారత జాతీయ జెండాను ఎగురవేసి భారత దేశ ఘనతను ప్రపంచానికి చాటిచెప్పారు.

పర్వతారోహకుల అభినందన కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ఆర్‌డివి చంద్రశేఖర రావు, సబ్బవరం గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ వి. శేషుకుమారి, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరనాథుని తరహాలో మరో
## మంచు శివలింగం



చమోలీ: దేవభూమిగా ప్రసిద్ధి పొందిన ఉత్తరాఖండ్‌లోని ఒక గుహలో మంచు శివలింగం ఏర్పడుతుంటుంది. దీనిని అమరనాథునిగా భక్త జనం కొలుస్తారు. చమోలీ జిల్లాలోని జోషిమఠ్‌కు వంద కిలోమీటర్ల దూరంలో భారత్ చైనా సరిహద్దుల్లో నీతీ అనే శివారు గ్రామముంది. అక్కడికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో నీతీ మహాదేవ్ మందిరం ఉంది. ఇక్కడికి సమీపంలోని ఒక గుహలో ఇటీవల మంచు శివలింగం ఏర్పడింది. పైగా పర్వతంపై నుంచి జలధారలు ఈ శివలింగంపై నుంచి జాలువారుతున్నాయి. సైనికుల ఆధీనంలో ఉండే ఈ గ్రామానికి చేరుకోవాలంటే వారి అనుమతి తప్పనిసరి.

# అమెరికాలో లోకేశ్ బిజీబిజీ

అట్లాంటా: నవ్యాంధ్రలో పెట్టుబడుల కోసం అమెరికాలో మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతంగా సాగుతోంది. అట్లాంటాలో పర్యటిస్తున్న లోకేశ్ వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా అట్లాంటా సమావేశంతోపాటు ఎన్నారైలతోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తున్నారు.

మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన అట్లాంటాకు చేరింది. కార్ట్‌టిక్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మంత్రి.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా ప్రస్తుతం 12 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి తీసుకెళ్లేందుకు యత్నిస్తున్నామని వివరించారు. ఈ-ప్రగతి ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రభుత్వ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో తెలివైన యువత అందుబాటులో ఉండడంతో వారికి ఆధునాతన సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నట్లు లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.




# ముందస్తు పరీక్షల ద్వారానే రొమ్ము కేన్సర్ నివారణ

సాగర్‌నగర్ : దేశంలో కేన్సర్ మరణాలను తగ్గించాలంటే ముందస్తు పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను గుర్తించి చికిత్స అందించగలిగితే ప్రయోజనం ఉంటుందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ-బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సదస్సులో నిపుణులు సూచించారు. సదస్సును ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించిన గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించే దిశగా బయోమార్కర్స్‌పై పరిశోధకులు దృష్టి నిలపాలన్నారు. మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా కేంద్రం నిపుణుడు డాక్టర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలో రొమ్ము కేన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న మహిళల సంఖ్య ఆందోళనకర రీతిలో పెరుగుతోందన్నారు. కేన్సర్ బారిన పడకుండా ఉండాలంటే యువత ముందస్తు వేక్సిన్‌ల ద్వారా జాగ్రత్తలు తీసుకోవచ్చునన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ రేడియో డయాగ్నసిస్ విభాగం అధిపతి డాక్టర్ బి.కె.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కేన్సర్‌ను ముందుగా గుర్తించడంలో పరిశోధనలు ఉత్తమ ఫలితాలను అందిస్తున్నాయని ముఖ్యంగా రేడియో డయాగ్నస్టిక్స్, ఎమ్ఆర్ఐ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.మళ్ళ




రామారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రలో వివిధ జిల్లాల నుంచి వచ్చి విద్యార్థులకు రొమ్ము కేన్సర్‌పై అవగాహన కలిగించారు. ప్రొ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, యుజుసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com